సాక్షి 24|7

మంచిర్యాల

శనివారం 19-8-2017

- అక్రమ నిర్మాణం, ఇతర భవనాల కోసం రోడ్డు విస్తరణకు బ్రేక్
- బెల్లంపల్లి చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్‌కు ప్రతిపాదిత రోడ్డు
- కానీ ఐకేపీ భవనం వరకే విస్తరణ, డివైడర్ల నిర్మాణం
- పెద్దల భూ ఆక్రమణల పర్వంలో మరో కోణం

మాస్టర్‌ప్లాన్‌కే మంగళం



రైల్వేస్టేషన్‌కు వంద మీటర్లకు ముందే.. మధ్యలోనే ఆగిన డివైడర్.. (రోడ్డు విస్తరణ, డివైడర్ ఏర్పాటు అక్కడివరకే)

సాక్షి, మంచిర్యాల:

అక్రమ భవనాల కోసం రోడ్డు మాస్టర్ ప్లాన్‌నే మార్చేశారు. విస్తరణ జరిపితే రోడ్డు పక్కనున్న కట్టడాలకు, కొత్త నిర్మాణాలకు నష్టం జరుగుతుందని భావించి ముందుగానే జాగ్రత్తపడ్డారు. దీంతో ఏకంగా రోడ్డు విస్తరణ దూరాన్నే తగ్గించారు. దాదాపు వంద మీటర్ల ముందే విస్తరణను ఆపేయడంలో సఫలమయ్యారు. ఇది మంచిర్యాల పట్టణంలో బెల్లంపల్లి చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ వరకు చేపట్టిన ఆర్‌అండ్‌బీ రోడ్డు విస్తరణ కథా కమామీషు.

మాస్టర్ ప్లాన్ 100 మీటర్లు

బెల్లంపల్లి చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ వరకు ఉన్న రోడ్డు అత్యంత రద్దీతో కూడుకున్నది. ఈ రోడ్డులోనే బస్టాండు, రైల్వేస్టేషన్, పోలీస్‌స్టేషన్‌లు ఉండగా, జిల్లా కేంద్రం అయ్యాక బాలుర పాఠశాలలో కొత్తగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఏర్పాటు చేశారు. మంచిర్యాలలోని ప్రధానమైన మార్కెట్‌కు వెళ్లేందుకు కూడా ఇదే దారి. రోడ్లు, భవనాల శాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డు మున్సిపల్

- మిగతా 2లో ▶

సర్కార్ బద్‌నామ్ అవుతోంది .. స్పందించండి

- జెడ్పీ సమావేశంలో 'సాక్షి' కథనాలపై అధికార సభ్యులు
- వారం రోజుల్లో చర్యలు తీసుకుంటాం : కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

- వివరాలు 2 లో ▶

- అదీ కూడా తూతూమంత్రంగానే.
- చర్చించని మరో సగం అంశాలు
- మధ్యాహ్నానికే సభ సగం ఖాళీ
- సమావేశానికి ఎమ్మెల్యేలు గైర్హాజరు
- సభ్యుల ప్రశ్నలు.. అధికారుల తడబాటు
- జెడ్పీ సర్వసభ్య సమావేశం తీరు ఇదీ

సగం అంశాలపైనే.. చర్చ

ఆదిలాబాద్‌అర్బన్: ఉమ్మడి జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై చర్చించి వాటికి పరిష్కారం చూపించాల్సిన జిల్లా పరిషత్ సమావేశం ఎప్పటివలే చప్పగా సాగింది. ఎజెండాలో 40 అంశాలు పేర్కొనగా వాటిలో సగం అంశాలపైనే.. అది కూడా తూతూ మంత్రంగా చర్చ సాగింది. ఉమ్మడి జిల్లాలోని ఓ మంత్రి, సగం మంది ఎమ్మెల్యేలు, ఓ కలెక్టర్, పలువురు అధికారులు సమావేశానికి గైర్హాజరు కాగా.. వచ్చినవారు సైతం మధ్యాహ్నానికే ఇంటిదారి పట్టడంతో సభ సాయంత్రానికి వెలవెలబోయింది.

- వివరాలు 3లో..



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ శోభారాణి, నిర్మల్, మంచిర్యాల, కుమురం భీం జిల్లాల కలెక్టర్లు ఇలంబరిది, ఆర్‌వీ.కర్ణన్, చంపాలాల్

మెలకువలతోనే పంటలకు మేలు



సాక్షి 'ఫోన్‌ఇన్'కు రైతుల నుంచి విశేష స్పందన

- ఉమ్మడి జిల్లా నుంచి వందకు పైగా కాల్స్
- రైతుల సందేహాలు నివృత్తి చేసిన శాస్త్రవేత్తలు

- వివరాలు 7లో ▶

మంచిర్యాల । శనివారం । ఆగస్టు । 19 । 2017 సాక్షి

కస్తూరిబా విద్యాలయాల్లో ఖాళీలు

మంచిర్యాలసిటీ: మంచిర్యాల జిల్లాలోని నస్పూర్, హాజీపూర్, కన్నెప ల్లి కేజీబీవీ పాఠశాలల్లో 2017–18 విద్యాసంవత్సరంలో 6, 7వ తరగ తుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని మంచిర్యాల డీఈవో డాక్టర్ కె.రవికాం త్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నస్పూర్‌లో 6, 7 తర గతుల్లో 24 సీట్ల చొప్పున ఖాళీగా ఉన్నాయన్నారు. అదే విధంగా హాజీపూర్‌లో 15, కన్నెపల్లిలో 25 సీట్లు ఉన్నాయని, అర్హులైన విద్యార్థు లు ఆయా పాఠశాలల్లో చేరుటకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా డీఈవో కోరారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనం పెంపు

మంచిర్యాలసిటీ: సింగరేణి బొగ్గు గనుల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లా డారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి రూ.988 అదనంగా ప్రతినెల ఇవ్వ డానికి యాజమాన్యం అంగీకరిస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. గత నెల 25న బీజేపీ రాష్ట్ర కమిటీ, అనుబంధ సంఘం బీఎంఎస్ నాయకు లతో కలిసి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గోయల్‌ను కలిసి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలను వివరించినట్లు పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి అదేరోజు సమస్యలను పరిష్క రించాలని సింగరేణి చైర్మన్‌ను ఆదేశించినట్లు తెలిపారు. ఈ నేప థ్యంలో చైర్మన్ కార్మికుల వేతనాలు పెంచేందుకు అంగీకరిస్తూ శుక్ర వారం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పెంచిన వేతనాలు ఈ ఏడాది జనవరి నుంచి అమలులోకి రానున్నాయని, ఏరియర్స్ కూడా చెల్లించేందుకు యాజమాన్యం అంగీకారం తెలిపిందన్నారు.

ఎంఆర్ టీకాలతో వ్యాధి నిరోధకశక్తి

మందమర్రి: తట్టు వ్యాధిని తరిమేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీజిల్స్, రుబెల్లా టీకాలను రెండో రోజు వివిధ ప్రైవేట్ పాఠ శాలల విద్యార్థులకు వేశారు. శుక్రవారం పట్టణంలోని శివాని పాఠ శాల విద్యార్థులకు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు విద్యార్థులకు ఎంఆర్ టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం పద్మ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జైపూర్: కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు సింగరేణి సంస్థ చర్య లు తీసుకోవాలని ఏఐటీయూసీ ట్రేడ్స్‌మెన్ సెక్రటరీ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందారం 1ఏ గనిపై నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జేఎంఈటీల శిక్షణ కాలాన్ని 5 సంవత్స రాల నుంచి 2 రెండు సంవత్సరాలకు కుదించాలని ఆయన కోరారు. జే ఎంఈటీలకు సీ గ్రేడ్‌కు బదులు బీ గ్రేడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బదిలీ వర్కర్ల సమస్యల్లో ముఖ్యమైనది 190 మస్టర్లు నిండి కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్యక్ర మంలో మైనింగ్ స్టాఫ్ బెల్లంపల్లి ఇన్‌చార్జి వంగల రాజేశ్వర్‌రావు .బ్రాంచ్ కార్యదర్శి వేముల నరేందర్.బాదాస్‌పైదా పాల్గొన్నారు.

పవర్‌ప్లాంట్‌లో స్వచ్ఛ పక్వాడా

జైపూర్: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జైపూర్‌లో నడుస్తున్న విద్యుత్తు ఉత్పాదన కేంద్రంలో శుక్ర వారం స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇందులో ఇందులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌కుమార్ సూర్ మాట్లాడుతూ మొక్కలు నాటితే పచ్చదనం పెరుగు తుందన్నారు. ఇందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కోరారు. జన రల్ మేనేజర్ రాజేశ్, ఓఅండ్ఎం చీఫ్ జైన్‌సింగ్, సివిల్ ఏజీఎం రమేశ్, డీవై జీఎం సాయికృష్ణ పాల్గొన్నారు.

గనులపై చెత్తా చెదారం తొలగింపు

శ్రీరాంపూర్(మంచిర్యాల): కేంద్ర జల పారిశుధ్య, బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణిలో స్వచ్ఛభారత్ పక్వాడా నిర్వ హించారు. శ్రీరాంపూర్ డివిజన్‌లోని పలు గనులపై శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. స్థానిక జీఎం కార్యాలయ ఆవరణలోని చెత్తాచె దారం, పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జీఎం సుభాని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు తాము ఉద్యోగం చేసే చోట పరిసరాల పరిశుభ్రత పాటించాల న్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం పీవీ సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) చిత్తరంజన్‌కుమార్, సివిల్ డీజీఎం శ్రీనివాస్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓసీపీ, ఆర్కే 7గనిపై..

ఓసీపీలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం సుభాని, ప్రాజెక్టు అధికారి కవీంద్రుడు, ఇన్‌చార్జి మేనేజర్ కేవీఎన్ రెడ్డి, రక్షణాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు మంద మల్లారెడ్డి, సత్యనారాయ ణరెడ్డి, సంక్షేమ అధికారి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్‌కే మంగళం

▶మొదటిపేజీ తరువాయి

మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 మీటర్లు. దీన్ని గతంలో విస్త రించినప్పటికీ, జిల్లా కేంద్రం కావడంతో పెరిగిన ట్రాఫిక్ నేపథ్యంలో మరింత విస్తరించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇటీవలనే రూ.2 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. పనులు కూడా ఇటీవలే మొదలయ్యాయి.

రోడ్డును కమ్మేసిన నేతలు...

రోడ్డు పేరే 'బెల్లంపల్లి చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్' వరకు. కానీ ఇప్పుడు రైల్వేస్టేషన్ చౌరస్తా కన్నా వంద మీటర్ల దూరం ముందు వరకే ఆర్అండ్‌బీ రోడ్డు అని కొత్త వాదన మొదలైంది. రోడ్డు విస్తరణ పనులు జర గడం లేదు కానీ, ఇటీవలే రోడ్డు డివైడర్ ఏర్పాటు పను లు మాత్రం మొదలయ్యాయి. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఆర్అండ్‌బీ రోడ్డు డివైడర్ అనే కార ణంగా ఎక్కడా యూ టర్న్‌కు అవకాశం ఇవ్వకుండా నిర్మాణ పనులు చేపట్టారు. బస్టాండ్ ముందు వాహ నాలు రోడ్డు దాటేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా డివైడర్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. కానీ రైల్వే స్టేషన్‌కు సుమారు వంద మీటర్ల ముందే డివైడర్‌ను ఆపించేశారు. ఆర్అండ్‌బీ రోడ్డు అక్కడి వరకేనని చెపు తున్నారు. అక్కడినుంచి వంద మీటర్లు మున్సిపల్ రోడ్డు అనేది కొత్త వాదన. దీనిపై వివరణ కోసం ప్రయ త్నించగా, ఆర్అండ్‌బీ అధికారులు అందుబాటులోకి రాలేదు.



మాస్టార్ ప్లాన్ నమూనా చిత్రం

రోడ్డు పక్కన భవనాల కోసమే...

రోడ్డు విస్తరణ పనులు జరిగితే రైల్వేస్టేషన్ ముందు నుంచి బెల్లంపల్లి చౌరస్తా రోడ్డులో కుడివైపున ఉన్న భవ నాలను కూల్చివేయాల్సి వస్తుంది. స్టేషన్ ముందు పోస్టాఫీస్, బీఎస్ఎన్ఎల్ ఆఫీసు ఉండగా, దాని పక్కన ఓ ప్రైవేటు లాడ్జి ఉంది. దానికి ఆనుకొని కొత్తగా ప్రభుత్వ స్థలంలో రెగ్యులరైజేషన్ ద్వారా పొందిన హక్కుతో నిర్మిస్తున్న భవనం ఉంది. అది దాటితే ఐకేపీ బిల్డింగ్. రోడ్డు విస్తరణ కూడా ఐకేపీ భవనం ముందు వరకే జరిపేందుకు రంగం సిద్ధం చేశారు. అయితే మాస్ట ర్‌ప్లాన్ ప్రకారం జరిగితే బీఎస్ఎన్ఎల్ భవనం వరకు ఆస్తులు పోతాయి. ఈ మేరకు గతంలోనే అక్కడ మార్కింగ్ చేశారు. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ జరిగినా, తమ భవనాలకు నష్టమేమీ జరగకుండా చేసిన కుట్రగా స్థానికులు చెపుతున్నారు. మున్సిపాలిటీ లో కీలక స్థానాల్లో ఉన్న వారికోసం రోడ్లు కూడా అలైన్ మెంట్లు కూడా మారడం గమనార్హం.

సర్కార్ బద్‌నామ్ అవుతోంది.. స్పందించండి

సాక్షి, మంచిర్యాల: మంచిర్యాల జిల్లాలో జరుగు తున్న భూబాగోతాలపై 'సాక్షి' దినపత్రికలో వస్తున్న వరుస కథనాలతో అధికార పార్టీ ఉక్కిరిబిక్కిరి అవు తోంది. పత్రికలో వస్తున్న వరుస కథనాల వల్ల ప్రభు త్వం బద్‌నాం అవుతుందని, కబ్జాలకు పాల్పడే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని టీఆర్ ఎస్ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించారు. శుక్ర వారం ఆదిలాబాద్‌లో జిల్లా పరిషత్ సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల ఎంపీపీ బేర సత్యనారాయణ తో పాటు ఎమ్మెల్సీ పురాణం సతీష్ 'సాక్షి'లో గురు, శుక్రవారాల్లో వచ్చిన భూకబ్జాల వార్తలను ప్రస్తావించారు. 'మంచిర్యాల లో అసలు భూ కబ్జాలు ఎవరు చేస్తున్నారు. వారి వెనుక ఎవరున్నారు. దీనివెనుకున్న రాజకీయ నేతలె వరో ఇప్పటికీ తెలియడం లేదు. కానీ అధికార పార్టీ అండదండలతో చెరువులు, భూములు కబ్జా అని పత్రికలలో వార్తలు వస్తున్నాయి.. సాక్షితో పాటు ఇతర పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వం బద్నాం అవుతుంది' అని ఘాటుగా స్పందించారు. 'పోచమ్మ చెరువును ఎవరు కబ్జా చేశారు? రాం చెరువులో ఆక్రమణలకు కారణాలెవ రో' కలెక్టర్ వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సర్వే చేసి ప్రభుత్వ భూములు ఉన్నట్లైతే స్వాధీనం చేసుకోవాలని, భూ కబ్జాలు చేసినోళ్లను ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశారు.

వారం రోజుల్లో చర్యలు

మంచిర్యాల జిల్లాలో చెరువుల ఆక్రమణలకు సంబంధించి సర్వే చేయాల్సి ఉందని కలెక్టర్ ఆర్‌వీ.క ర్ణన్ చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు స్పందించిన కలెక్టర్ సమాధానమిస్తూ చెరువులకు సంబంధించిన భూము లను సర్వే చేసి ప్రహరీలు ఖరారు చేయాల్సి ఉంద న్నారు. నీటిపారుదల, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే చేసి రిపోర్టు ఇస్తేనే ప్రభుత్వ భూమి, శిఖం భూమి, చెరువు భూమి అని తేల్చవచ్చని చెప్పారు. 'జిల్లాలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి.. ఎవరెవరి పేరు మీదా ఉన్నాయి.. అనే వివరాలు మొబైల్ యాప్ ద్వారా చూడవచ్చు. మంచిర్యాలలో ఒకే వ్యక్తి పేరు మీద 57 ఎకరాల భూమి ఉన్నట్లు నా దృష్టికి వచ్చింది. భూముల సమస్యలు పరిష్కరించడం అంత సులువు కాదు. ఇందుకు కొంత సమయం పడుతుంది' అని పేర్కొన్నారు.

మంచిర్యాల సీఐ సుధాకర్ బదిలీ

- రామగుండం సీపీకి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు
- మంచిర్యాలకు ఇన్‌చార్జి సీఐగా ప్రమోద్‌రావు
- సీఐ పోస్టు కోసం మొదలైన పైరవీలు



బదిలీపై వెళ్తున్న సీఐ సుధాకర్



ఇన్‌చార్జిగా రానున్న సీసీసీ సీఐ ప్రమోద్‌రావు

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణ సీఐగా పని చేసిన దామెర సుధాకర్‌ను రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు అటాచ్ చేస్తూ శుక్రవారం కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ ఉత్తర్వులు జారీ చేశారు. సీసీసీ నస్పూర్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ప్రమోద్‌రావుకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2015 అక్టోబర్ 28న మంచిర్యాల పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సుధా కర్ 22 నెలల పాటు సమర్థవంతంగా విధులు నిర్వ హించారనే పేరుంది. అసాంఘిక కార్యకలాపాలు, దొంగ తనాలు, గుట్కా, గుడుంబా నిర్మూలనకు అనేక చర్యలు చేపట్టారు. ఇటీవల పోలీస్ శాఖలో చేపట్టిన 5ఎస్, కార్సి విధానం అమలుకు మంచిర్యాల పోలీస్ స్టేషన్ నుంచే శ్రీకారం చుట్టారు.

పైరవీలు షురూ

మంచిర్యాల టౌన్ సీఐ బదిలీ కాగానే ఈ పోస్టు కోసం అప్పుడే పైరవీల పర్వం మొదలైందని సమాచారం. గతంలో సీఐగా పనిచేసిన సురేష్ సీఐడీ విభాగానికి బదిలీపై వెళ్లగా ఆ పోస్టు రెండు నెలలపాటు ఖాళీగా ఉంది. అప్పుడు కూడా ఇక్కడికి వచ్చేందుకు చాలా మంది పైరవీలు చేశారు. తాజాగా సీఐ పోస్టు ఖాళీ కావ డంతో గతంలో ఇక్కడికి వచ్చేందుకు ప్రయత్నించిన ముగ్గురు సీఐలు మళ్లీ తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

స్వచ్ఛ పక్వాడాలో భాగస్వాములు కావాలి

నస్పూర్(మంచిర్యాల): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీరాం పూర్ జీఎం ఎస్‌డీఎం సుభాని పేర్కొ న్నారు. స్వచ్ఛ పక్వాడాపై అవగాహన కల్పించేందుకు పాలిటెక్నిక్ విద్యార్థులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఆర్‌కే–6 గుడిసెలు ఏరియాలో ర్యాలీని జీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రగతి మైదానం వరకు ర్యాలీ కొనసాగింది. కాలనీల్లో చెత్తచె దారం నిల్వ ఉండకుండా చూడాలని, పరిస రాలు పరిశుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో డీవైజీఎం పర్సనల్ చిత్తరం జన్‌కుమార్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్ఓటూ జీఎం సత్య నారాయణ, ఏజీఎం ఫణి, డీవైపీఎం తుకారాం, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సుధాకర్ రావు, టీబీజీకేఎస్ నాయకులు అశోక్ తదిత రులు పాల్గొన్నారు.

సగం అంశాలపైనే చర్చ



ప్రొటోకాల్ పాటించడం లేదని సభలో లేచి మంత్రికి వివరిస్తున్న మహిళా సభ్యులు

మహిళా సభ్యుల నిరసన..

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మహిళా సభ్యులు తమకు తరచూ ఎదురవుతున్న సమస్యలపై ఆవేదన వ్యక్తం చేశారు. 'ఓ మంత్రో.. ఓ ఎంపీనో.. ఓ ఎమ్మెల్యేనో.. తమ పరిధిలోని గ్రామాలకు వచ్చి సభలు, సమావేశాలు నిర్వహిస్తుంటే వేదికపైకి వెళ్లాలంటేనే భయం వేస్తోంది. సమావేశాల్లో మహిళా సభ్యులు అని చూడకుండా కొంతమంది వ్యక్తులు వెనుక నుంచి తాకుకుంటూ వెళ్లిపోతుంటారు. అంత మందిలో ప్రశ్నించే అవకాశం లేక సర్దుకుంటూ పోతున్నాం. కొంతమంది మహిళా జెడ్పీటీసీలతో వారి పతులు వస్తుంటారు.. ఇంకొందరు మహిళా సభ్యులు భర్త రాకున్నా కూడా సమావేశాలకు, సభలకు వెళ్లాల్సి వస్తోంది.. అలాంటి తరుణంలో ఈ విషయాలు చోటు చేసుకుంటున్నాయి..' అని దిలావర్‌పూర్ జెడ్పీటీసీ అంగూర్ సుజాత వాపోయారు. దీంతో ఆమెకు మద్దతుగా మహిళా సభ్యులంతా లేచి నినాదాలు చేశారు. నామినేటెడ్ పోస్టుల్లో కొనసాగుతున్న నేతలను పిలిచి కొబ్బరికాయలు కొట్టిస్తున్నారని.. ప్రజల చేత ఎన్నుకోబడిన తమ విషయంలో మాత్రం ప్రొటోకాల్ పాటించలేదని మహిళా జెడ్పీటీసీ సభ్యులు సభ్యులు పేర్కొన్నారు. దీనిపై అధికారులు సమాధానం ఇవ్వకపోవడంతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జోక్యం చేసుకుని.. ఇకనుంచి అలా జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఆదిలాబాద్‌అర్బన్: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఉదయం 10.30 గంటలకు సభ ప్రారంభం కావాల్సి ఉండగా, గంట ఆలస్యంగా ప్రారంభమై సాయంత్రం 6.30 గంటల వరకు కొనసాగింది. జెడ్పీ చైర్‌పర్సన్ వల్లకొండ శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, రేఖానాయక్, రాథోడ్ బాపురావు, విఠల్ రెడ్డి,మంచిర్యాల, కుమురంభీం, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు ఆర్‌వీ.కర్ణన్, చంపాలాల్, ఇలంబరిది, ఆదిలాబాద్ జాయింట్‌కలెక్టర్ కృష్ణారెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు.మంత్రి జోగు రామన్న, బెల్లంపల్లి, మంచిర్యాల, సిర్పూర్ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య, నడిపెల్లి దివాకర్‌రావు, కోనేరు కోనప్ప, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఆదిలాబాద్ కలెక్టర్ జ్యోతిబుద్ధ ప్రకాష్ గైర్హాజరయ్యారు.

సమస్యలను ప్రస్తావించిన సభ్యులు..

సమావేశంలో ఎజెండాలో 40 అంశాలు పొందుపర్చగా.. సగం అంశాలే చర్చకు వచ్చాయి. మరో సగం అంశాలకు సంబంధించి అధికారులను సభ్యులు ప్రశ్నించకపోవడంతో సమావేశం సాదాసీదాగా ముగిసింది. జెడ్పీ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ స్థాయీ సంఘ, సర్వసభ్య సమావేశాలకు అధికారులు హాజరుకావాలని, లేదంటే చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు, అధికారుల సహకారంతోనే ప్రభుత్వ పథకాలు ముందుకెళ్తాయన్నారు. ముందుగా హరితహారం, గొర్రెల పంపిణీ, చేపల పెంపకంపై చర్చించారు. ఉట్నూర్, ఇంద్రవెల్లి, పెంబి ప్రాంతాల్లో రోజుకు 30 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని సభ్యులు ప్రస్తావించారు. హరితహారంతో కోట్ల రూపాయలు వృథా అవుతున్నాయని, ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారో, అందులో ఎన్ని బతుకున్నాయో తెలపాలని ఆసిఫాబాద్ జెడ్పీటీసీ హేమాజీ డిమాండ్ చేశారు. వేమనపల్లిలో నకిలీ పత్తి విత్తనాలు వెలుగుచూశాయని, గ్రామాల్లోనూ వాతావరణ కేంద్రాలు లేవని సభ్యులు పేర్కొన్నారు. జైపూర్‌లో పశువుల ఆసుపత్రి నిర్మించి 15 ఏళ్లు అవుతున్నా ఇప్పటివరకు ప్రారంభించలేదని పేర్కొన్నారు. మంచిర్యాలలో చేపల పెంపకానికి ఎన్ని చెరువులు ఎంపిక చేశారని, వేరే చెరువులో చేప పిల్లలను వేసి నాగసముద్రం చెరువులో వేసినట్లుగా రికార్డులు తయారు చేశారని అధికారులపై సభ్యులు మండిపడ్డారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల పంపిణీలో బ్యాంకుల ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడం లేదని, మంచిర్యాలలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన వారికే కొత్తగా రుణాలు ఇస్తున్నారని సభలో ప్రస్తావించారు. మంజూరైన లబ్ధిదారులకు కాకుండా ఇతరులకు ఇస్తున్నారని పేర్కొన్నారు. దండేపల్లిలో 96 యూనిట్లు కేటాయించగా 46 మందికి మంజూరు లభించిందని, మిగతావి ఏమయ్యాయో తెలియవని సభ్యులు పేర్కొనగా, అలాంటివి జరగడం లేదని, ఏమైనా ఉంటే చర్యలు తీసుకుంటామని అధికారులు సమాధానమిచ్చారు. ఎస్సీ కోటాకు రెండేసిమార్లు రుణాలు మంజూరు కాగా బీసీ, ఎస్టీ, మైనార్టీల వారికి ఒక్కసారి కూడా పూర్తి కావడం లేదని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. లక్సెట్టిపేటలో రెండు వేలకు పైగా మైనార్టీ జనాభా ఉంటే ఒకే యూనిట్‌ను మంజూరు చేశారని, మందమర్రిలోని బీసీ బాలికల వసతిగృహాన్ని సింగరేణి భవనంలోకి మార్చాలని, మంచిర్యాలలో ముస్లిం పాఠశాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సభలో అన్నారు. లక్ష్మణచాందలో అంగన్‌వాడీ భవనాలు కూలిపోయే దశలో ఉన్నాయని, దీనిపై అధికారులు స్పందించాలన్నారు. కుంటాలలో గర్భిణులకు పౌష్టికాహారం ఎక్కడ వండి పెడుతున్నారో అధికారులు తెలపాలని, మందమర్రిలో అంగన్‌వాడీ కేంద్రం అవసరమని, కేంద్రాలకు నాణ్యమైన పాలను సరఫరా చేయాలని సభ్యులు పేర్కొన్నారు. కేసీఆర్ కిట్ గురించి మహిళలకు తెలియడం లేదని, దీనిపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు మండిపడ్డారు. స్వయంగా రాష్ట్రమంత్రే సూట్‌కేస్‌ను పట్టుకుని వీధుల్లో తిరిగి అవగాహన కల్పించాల్సి వస్తుందని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్లు గడుస్తున్నా ఆసుపత్రుల అడ్వైజరీ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. రిమ్స్ ఆస్పత్రిలో జెడ్పీటీసీలని పట్టించుకోవడం లేదని, ఆవరణలో శానిటేషన్ సరిగా లేదని ఆ శాఖ అధికారిపై మండిపడ్డారు. విద్యాశాఖకు సంబంధించి అదనపు తరగతిగదుల నిర్మాణాలు, విద్యా వాలంటీర్ల నియామకాలపై చర్చించారు. అనంతరం పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, ఇతరశాఖల ప్రగతిపై చర్చించారు.

అధికారులు హాజరు కావాలి..



జిల్లా పరిషత్‌లో నిర్వహించే సర్వసభ్య, స్థాయి సంఘ సమావేశాలకు జిల్లా ఉన్నతాధికారులు తప్పకుండా హాజరు కావాలి. అధికారులు లేకపోవడంతో అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రావడం లేదు. హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుంది.

- శోభారాణి, జెడ్పీ చైర్‌పర్సన్

సభ్యులు స్వచ్ఛందంగా వెళ్లాలి..



అధికారులు పిలువ లేదని కాకుండా సభ్యులు స్వచ్ఛందంగా హరిత హారం, ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లాలి. ప్రొటోకాల్ ప్రకారంగా అధికారులు సభ్యులకు సమాచారం ఇవ్వాల్సిందే. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు గుర్తించిన క్వారీల నుంచి ఇసుకను ఇవ్వాలి. ఇండ్లకు ఇవ్వకుండా అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం. లబ్ధిదారులకు నేరుగా సబ్సిడీ రుణాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

- ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి

అడ్వైజరీ సమావేశాలు ఏవీ..



ఆస్పత్రుల అడ్వైజరీ కౌన్సిల్ సమావేశాలు ఎప్పుడు నిర్వహిస్తున్నారు... నాలుగు జిల్లాల్లో ఇంత వరకు జరిగాయా.. అనేది తెలపాలి. బోథ్ ఎక్స్ రోడ్ వద్ద ఎన్ని మొక్కలు నాటారు. అందులో ఎన్ని బతుకున్నాయి. బహిరంగంగా ఇసుక రవాణా జరుగుతున్నా చర్యలు చేపట్టడం లేదు. స్థాయి సంఘ సమావేశాలకు 65 మంది అధికారులు రాకపోగా, నలుగురే ఎందుకు రాలేదో వివరణ ఇచ్చారు. మిగతా వారు ఇవ్వలేదు. పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి.

- గోడం నగేశ్, ఆదిలాబాద్ ఎంపీ

అవగాహన ఉన్న వారినే రమ్మనాలి..



సభలు, సమావేశాలకు తమ శాఖలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న అధికారులను మాత్రమే రమ్మనాలి. మంచిర్యాలలో పోచమ్మ చెరువు భూకబ్జా గురించి బద్నాం అవుతున్నాం.. సర్వే చేసి భూములు స్వాధీనం చేసుకోవాలి. కబ్జా చేసినోళ్లను ప్రాసిక్యూట్ చేయండి.

- పురాణం సతీశ్, ఎమ్మెల్సీ

పర్మిషన్ లేకున్నా రవాణా..



ఇంద్రవెల్లి, ఉట్నూర్‌లలో పర్మిషన్ లేకున్నా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు.. కానీ డబుల్ బెడ్ రూంకు అడిగితే మాత్రం జీవోలు అడ్డు వస్తున్నాయి. రోజుకు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తీసుకెళ్తున్నారు. దీనిపై చర్యలేవి. అధికారులు స్పందించాలి.

- రేఖా శ్యాంనాయక్, ఖానాపూర్ ఎమ్మెల్యే

భూ సమస్యను పరిష్కరిస్తాం..



మంచిర్యాలలో జరుగుతున్న భూ సమస్యను పరిష్కరిస్తాం. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూస్తాం. ఇందుకు సర్వే చేయాల్సి ఉంది. మంచిర్యాలలో ఒకే వ్యక్తి పేరున 57 ఎకరాల భూమి ఉన్నట్లు సమాచారం ఉంది. ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో, పట్టా భూములు ఎవరెవరి పేరు మీద ఉన్నాయనే వివరాలు మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. భూ సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుంది.

- ఆర్వీ కర్ణన్, మంచిర్యాల కలెక్టర్

సర్వే కొనసాగుతుంది..



ఇచ్చిన వారికే సబ్సిడీ రుణాలను అందజేస్తున్నారన్న సమాచారంతో పద్ధతి ప్రకారం సర్వే చేస్తున్నారు. ఇచ్చిన వారికే రుణాలు ఇస్తున్నారని ప్రభుత్వం గుర్తించింది. గత మూడేళ్ల వివరాలను పరిశీలించాం. అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరాలంటే సమయం పడుతుంది.

- ఇలంబరిది, నిర్మల్ కలెక్టర్

విజయ డెయిరీకి అప్పగించాం..

అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన పాలను సరఫరా చేసేందుకు విజయ డెయిరీకి బాధ్యతలను అప్పగించాం. ఇక నుంచి అంగన్‌వాడీలకు నాణ్యమైన పాలు అందుతాయి. అంగన్‌వాడీలకు బియ్యం సమీప షాపుల నుంచి పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాం. అమలుకు కొంత సమయం పడుతుంది.

- కృష్ణారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదిలాబాద్



సమావేశంలో పాల్గొన్న సభ్యులు, అధికారులు





మధ్యాహ్నం తర్వాత సగం ఖాళీ అయిన సభ దృశ్యాలు

-సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.1°/22.4°
28.0°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసంభక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
శనివారం ప్రత్యేక సేవ – అభిషేకం



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుకరావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522







పోషకాలే పైరుకు బలం

Padi-Panta



జింక్ పోషక లోపంతో పెరగని వరి పంట

మంచిర్యాలఅగ్రికల్చర్: మొక్కలకు గాలి, నీటి తోపాటు మొక్క ధృడంగా ఉండేందుకు పోషకాలు అవసరం. ఈ నేపథ్యంలో మొక్కకు ఎలాంటి పోషకాలు అవసరం, ఏ పోషకం ఎలా పనిచేస్తుందో వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీధర్‌చౌహాన్ వివరించారు.

మొక్కలకు 16 పోషకాలు అవసరం..

మొక్కలకు అధిక మోతాదులో అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కార్బన్, ఆక్సిజన్, ఉదజని, గంధకాన్ని స్థూల పోషకాలు అంటారు. ఇందులో కార్బన్, ఆక్సిజన్, ఉదజని ప్రకృతి సిద్ధంగా లభించే గాలి, నీటి ద్వారా మొక్కలకు అందుతాయి. మొక్కలకు అత్యంత అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాషియంను ప్రథమ శ్రేణి పోషకపదార్థాలు అంటారు. ఇవి భూమి నుంచి మొక్కకు లభిస్తాయి. కానీ పంటలు వేసిన కొద్దీ భూమిలో ఇవి తగ్గిపోతాయి. అందుకే పంటలు వేసిన భూమిలో ఈ లోటును భర్తీచేసేందుకు రసాయన ఎరువులు సేంద్రియ ఎరువులు వేయాల్సి ఉంటుంది. కాల్షియం, గంధకం, మెగ్నీషియంను ద్వితియ శ్రేణి పోషాకాలు అంటారు. ఇవి మొక్కకు ప్రథమశ్రేణి పోషకాల కంటే తక్కువ పరిమాణంలో అవసరమవుతాయి. ఇవి కూడా భూమి నుంచే చాల వరకు లభిస్తాయి. అవసరమైనప్పుడు ఎరువులు వేసి మొక్కలకు అందించవచ్చు. ఇదిగాక మొక్కలకు తక్కువ మోతాదులో అవసరమయ్యే జింక్, ఇనుము, రాగి, మాంగనీస్, బోరాన్, మాలిబ్డినం, క్లోరిన్‌ను సూక్ష్మపోషకాలు అంటారు. వీటికి తోడు సోడియం, సిలికాన్, కొబాల్ట్ పోషకాలు అవసరమని శాస్త్రవేత్తలు తేల్చారు.

నత్రజని లక్షణాలు..

మొక్కలలో కణజాలం పెంచేందుకు ఉపయోగపడుతుంది. మొక్కలలో అమినో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. మొక్కలలో మాంసకత్తుల శాతాన్ని పెంచుతుంది. మొక్కలకు ముదురు పచ్చదనాన్ని కలిగిస్తుంది. మొక్కలు త్వరగా, ఏపుగా పెరిగేందుకు తోడ్పడుతుంది. భాస్వరం, పోటాషియం కంటే నత్రజని వినియోగం ఎక్కువగా ఉంటుంది. నత్రజనిని అధికంగా వాడటం వల్ల మొక్కలు ఏపుగా పెరిగి భూమి మీద పడిపోతుంటాయి. చీడపీడలకు గురవుతుంటాయి. వరి లాంటి ధాన్యపు పైర్లలో గింజకంటే గడ్డిశాతం ఎక్కువగా వస్తుంది. పంటకాలం పెరుగుతుంటుంది.

భాస్వరం లక్షణాలు..

మొక్కలకు శక్తినిచ్చే ఏటీపీ అనే పదార్థం తయారికీ ఉపయోగపడుతుంది. మొక్క వేర్లు బలంగా ఉండటానికి తోడ్పడుతుంది. త్వరగా పూతకు, కోతకు వస్తుంది. గింజ బరువు, నాణ్యత పెరుగుతాయి. చిరుధాన్యపు పైర్లు ఎక్కవ పిలకలు తొడిగేలా చేస్తుంది.

పోటాషియం లక్షణాలు

మొక్కలకు వేడి, చలి, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే శక్తి ఇస్తుంది. పంట పెరుగుదలకు కావాల్సిన జీవన ప్రక్రియలలో, కిరణజన్య సంయోగ క్రియలో ప్రాముఖ్యత కలిగిన 60 ఎంజైములను ఉత్తేజపరుస్తుంది. చీడపీడలు, రోగాలు ఎక్కువగా సోకకుండా పంటలు తట్టుకునేలా చేస్తుంది.

కాల్షియం పోషకం లక్షణాలు..

మొక్కలలో పిండి పదార్థాలను చక్కెరగా మార్చడానికి ఉపయోగపడుతుంది. మొక్కల వేరుకొనలు, కాండం కొనలు అభివృద్ధికి చాలా అవసరం. వేరుశెనగ పంటలో గింజ బాగా ఊరటానికి అవసరం.

మెగ్నీషియం లక్షణాలు..

మొక్కలలో పిండిపదార్థం తయారీకి ఇది చాల అవసరం. మొక్కలలో ఆకుపచ్చని పదార్థం తయారీకి ఉపయోగపడుతుంది. స్థిరీకరించిన నత్రజనిని నిలుపుకునేందుకు ఇది ఎంతో అవసరం.

గంధకం లక్షణం..

ఆకులలో పత్రపూరిత రేణువులు తయారు కావడానికి గంధకం ఎంతో అవసరం. ఎంజైములను ప్రేరిపించడంలోనూ, గ్లూకోసైడ్స్ తయారీలోనూ, ఉల్లిపాయ, నూనెలలో ఘటునకు గంధకం అవసరం.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు



ఆశల పత్తి..

- పత్తివైపే ఆసక్తి చూపిన అన్నదాతలు
- సానుకూలంగా వర్షాలు

జన్నారం: వాణిజ్య పంట పత్తివైపే రైతులు ఈసారి కూడా ఆసక్తి చూపారు. జన్నారం మండలంలో ఈ ఖరీఫ్‌లో పత్తి పంట ఎక్కువగా సాగవుతోంది. బాగా కాపు కాసి గిట్టుబాటు ధర వస్తే ఆశలు పండినట్లేనని రైతులు భావిస్తున్నారు. అయితే వర్షాభావంతో ఏ మాత్రం దెబ్బతింటుందోనని మరోవైపు ఆందోళన చెందుతున్నారు. మండలంలో గతేడాది 15000 ఎకరాల్లో పత్తి సాగు చేయగా ఈసారి 16750 ఎకరాల్లో పత్తి సాగవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

గతేడాది పత్తి దిగుబడి ఆశాజనంగా ఉండడంతో పాటు గిట్టుబాటు ధర అమాంతం పెరగడంతో ఈసారి రైతులు పత్తివైపే దృష్టిసారించారు. గతేడాది గిట్టుబాటు ధర రూ.4800 పలికింది. ఆ తర్వాత మార్కెట్‌లో ధర అమాంతం పెరిగింది. ఈ నేపథ్యంలో ఈసారి కూడా రైతులు వరి పంట కంటే పత్తికే ఎక్కువ మక్కువ చూపించారు. ఇప్పటికే పంట ఏపుగా ఎదిగింది. దీంతో కావాల్సిన మందులు, పిచికారి పరికరాలు, ఔర అందుబాటులో ఉంచుకున్నారు. కలుపుతీత, మందులు వేయడం వంటి పనులు చేపడుతున్నారు. ధర్మారం, కలమడుగు, కవ్వాల్, చింతగూడ, ఇందన్‌పల్లి తదితర గ్రామాలలో పత్తి ఏపుగా పెరిగి పచ్చదనాన్ని పంచుతున్నాయి.



మండలంలో సాగవుతున్న పత్తి పంట

సానుకూలంగా వర్షాలు..

వరి సాగుకు సరిపడా వర్షాలు లేకున్న, పత్తి పంటకు ప్రాణం పోసేలా అడపదడపా వర్షాలు సానుకూలంగా పడుతున్నాయి. వర్షాలు పడటంతో పంటలు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో భారీ వర్షాలు పడితే మాత్రం పంట నష్టపోవాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. భారీ వర్షం పడితే ఆకు రంగు మారడంతో పాటు దిగుబడిపై ప్రభావం చూపించే పరిస్థితి నెలకొంటుందని అంటున్నారు.

మద్దతు ధర లేకపోతే నష్టమే



పంటలు పండితే ఒకటి.. పండకపోతే మరొకటి అన్నట్లు రైతు పరిస్థితి ఉంది. అన్ని రకాల వాతావరణం అనుకూలించి పంటలు పండితే ప్రభుత్వం మద్దతు ధర కల్పించదు. ఈసారి ప్రభుత్వం పత్తికి మద్దతు ధర కల్పించకుంటే నష్టమే జరుగుతుంది.

– బాలాజీ, రైతు, సోనాపూర్‌తండా

ఇప్పటికైతే పంట బాగుంది



గత సంవత్సరం పత్తి బాగ పండిందని ఈ సారి రెండెకరాల్లో సాగు చేశాను. ఇప్పటికైతే పంట బాగానే ఉంది. రెండు సార్లు ఔర కొట్టినా. ఇలాగే పంట ఉంటే పది రుపాయలు మిగులుతాయి. ప్రభుత్వం కల్పించే మద్దతు ధరపైనే ఆశలు.

– భాగ్యరావు, కవ్వాల్

ఆశాజనకంగా పంట



గతేడాదితో పోలిస్తే ఇప్పటి వరకు పత్తి పంటలు బాగానే ఉన్నాయి. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలు పరిశీలించాం. ఏమి చీడపీడలు సోకలేదు. ఇప్పుడు రసం పీల్చే పురుగు సోకే అవకాశం ఉంది. దీని నివారణకు మోనోక్రోటోపస్ ఎకరానికి 25 మీలీ పిచికారి చేయాలి. రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం.

– శైలజ, ఏవో

ముమ్మరంగా వరి నాట్లు



జన్నారం: జన్నారం మండలంలో వరినాట్లు ముమ్మరమయ్యాయి. కడెం ప్రాజెక్టు నీరు వదలడంతో ధర్మారం, కలమడుగు, చింతగూడ, రేండ్లగూడ, ఇందన్‌పల్లి, మురిమడుగు, తదితర గ్రామాల రైతులు కెనాల్ కింద పొలాలను సిద్ధం చేసి నాట్లు వేసుకుంటున్నారు. అడపా, దడపా వర్షం కురువడంతో నాట్లు వేగవంతం చేశారు. ఇప్పటి వరకు మండలంలో 4500 హెక్టార్లలో వరినాట్లు వేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ట్రాక్టర్లు, కూలీల కొరత కారణంగా కొంత ఆలస్యమవుతుందని రైతులు పేర్కొంటున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

న్యూస్ బాక్స్

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



లక్సెట్టిపేట: నోట్ పుస్తకాలు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

లక్సెట్టిపేట: రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షుడు నల్మాసు కాంతయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పుస్కూరి రంగారావు, బాసెట్టి చంద్రగుప్త, నరేందుల రవీంద్రకుమార్, ప్రధానోపాధ్యాయులు పెంటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఔదార్యం..

జన్నారం: మండలంలోని పొన్కల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మాణిక్యం 50 మంది విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, డిక్షనరీలు అందజేసి ఔదార్యాన్ని చాటారు. పేద విద్యార్థులకు తనవంతుగా సాయం చేసినట్లు ఈ సందర్భంగా మాణిక్యం పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జాజల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా సామూహిక కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని విశ్వనాథ ఆలయ కాలక్షేప మండలంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ పట్టణ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం నాయకులు కమలాకర్, ప్రవీణ్‌కుమార్, విఘ్నేశ్వర్ తదతరులు పాల్గొన్నారు.

'నామమాత్రంగా ఉద్యోగ ప్రకటన'

దండేపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ చేసిన ఉద్యోగ ప్రకటన నామమాత్రంగానే ఉందని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్‌రాథోడ్ విమర్శించారు. దండేపల్లిలో సంఘం నాయకులతో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడేళ్ల గడుస్తున్నా ఉద్యోగాల కల్పనలో తీవ్ర జాప్యం చేస్తుందని ఆరోపించారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై నిరుద్యోగుల్లో నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, నాయకులు రవీందర్, రాజేశ్, సతీష్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

దండేపల్లి: హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో దండేపల్లి కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ఎస్‌వో మంజుల తెలిపారు. అండర్ 14 విభాగంలో టి.అంజలి ప్రథమ స్థానంలో, అండర్ 16 విభాగంలో కె.స్రవంతి ద్వితీయ స్థానంలో నిలిచారని వెల్లడించారు. ఈ సందర్భంగా శుక్రవారం వీరిని పీఈటీ సుజాత, పాఠశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్‌వో, పీఈటీ

లోకల్ వాయిస్

కోతుల బెడద తీర్చాలి



నస్పూర్: శ్రీరాంపూర్ కాలనీలో కోతులు ఇండ్లలోకి వచ్చి నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంట్లోని వస్తువులు చిందర వందరం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రోడ్డుపైకి రావాలంటే కోతులతో భయమేస్తుంది. దాడులు చేసి గాయపరుస్తున్నాయి. అధికారులు స్పందించి కోతుల బెడద లేకుండా చూడాలి.

– ఎనుమట్ల మల్లేష్, శ్రీరాంపూర్

మహ్మదబాద్ వంతెనపై దిగబడిన బస్సు

- డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం


తాత్కాలిక రోడ్డుపై దిగబడ్డ బస్సు

జన్నారం(ఖానాపూర్): మండలంలోని మహ్మదబాద్ వంతెనపై శుక్రవారం ఆర్టీసీ బస్సు దిగబడింది. ఉదయం వర్షం కురవడంతో తాత్కాలిక రోడ్డుపై ఆదిలాబాద్ నుంచి హన్మకొండ వెళ్తున్న బస్సు బురదలో కూరుకుపోయింది. ఇందులో సుమారు 70మంది వరకు ఉన్నారు. ఇంకో అడుగు బస్సు ముందుకు వెళ్తే నీటిలో పడిపోయేది. డ్రైవర్ చాకచక్యంతో బస్సు నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. ప్రయాణికులు 100కు ఫోన్ చేయడంతో ఏఎస్సై షకీర్, హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు వంతెన వద్దకు వచ్చి బస్సును క్రేన్ సహాయంతో బయటకు తీశారు. అనంతరం ట్రాక్టర్లు, ప్లొక్లైనర్ సహాయంతో వంతెనపై అడ్డుగా ఉన్న రాళ్లను తొలగించి, కంకర, మట్టితో చదును చేయించారు. వాహనాలు రాకపోకలు కొనసాగించేలా రోడ్డు తయారు చేశారు. సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సమాచారం అందించి రాకపోకలు కొనసాగించినట్లు ఏఎస్సై షకీర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు పోలీసులను అభినందించారు.

'గిరి' ఉత్సవాలు నిర్వహిస్తాం

- ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావు


కార్యక్రమంలో మాట్లాడుతున్న కనక లక్కేరావు

కెరమెరి(ఆసిఫాబాద్): గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా గిరి ఉత్సవాలు నిర్వహిస్తామని ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావు తెలిపారు. ఇందుకోసం ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నాలుగు జిల్లాల కలెక్టర్లతో మాట్లాడానని పేర్కొన్నారు. మండలంలోని చిన్నసాకడ గ్రామంలో బాబా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరు విద్యావంతులై మంచి చెడులను అవగతం చేసుకున్నప్పుడే ఆదివాసీ సమాజం బాగుపడుతుందన్నారు. పౌష్టికాహారం తీసుకోకపోవడంతోనే రక్తహీనత పెరిగి ఆదివాసీలు మృతి చెందుతున్నారని, ప్రతీ ఒక్కరు తమ పొలాల్లో సంప్రదాయ పంటలు పండించాలని సూచించారు. బాలికల ఆశ్రమ పాఠశాలల్లో హెచ్‌ఎం, వార్డెన్‌లను మహిళా సిబ్బందిని నియమించేలా చూస్తామన్నారు. జాతి ఉనికి, మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని దాన్ని కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. 'మమ్మి–డాడి' సంస్కృతిని విడనాడి, మన సంస్కృతిని పిల్లలకు నేర్పుదామన్నారు. అక్టోబర్‌లో జరిగే కుమురం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తామని, ఉద్యోగాలను స్థానికులతోనే భర్తీ చేస్తామన్నారు. మరో నాలుగు పోస్టులను కూడా మంజూరైనట్లు తెలిపారు. 'దేవ్‌ధన్ గోదాం' గురించి అధికారులతో చర్చించానన్నారు. సీఎం కేసీఆర్‌కు గిరిజన చట్టాలపై అవగాహన ఉందని అందుకే మూడు పదవుల్లో ఆదివాసీలను నియమించారన్నారు. చట్టాలను భంగం కలిగించడానికి చూస్తే ఊరుకునేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వమే గుస్సాడీని గుర్తించందని చెప్పారు. అంతకు ముందు ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, యూత్, ఆశవర్కర్లు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మాంతయ్య, కేబీ ఉత్సవ కమిటీ చైర్మన్ మడావి రఘు, సర్పంచులు లింబారావు, జలపతిరావు, టీచర్లు నైతం నారాయణ, రామారావు, కర్ను, రవీందర్, ధర్మరావు, సంతోష్, యూత్ నాయకులు దేవ్‌రావు, ఆనందర్‌రావు, ప్రభాకర్, మోతీరాం, దంబిరావు, సోము, భరత్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి బజార్‌ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు.హైదరాబాద్‌లో ఈనెల 13న రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు ఏడుగురు ఎంపికయ్యారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల్లో 28 కేజీల విభాగంలో డి.సంహిత (7వ తరగతి), జి.రిత్విక్ (6వ తరగతి), 35 కేజీల విభాగంలో ఎండీ.సాధిక్‌పాషా (8వ తరగతి), 40కేజీల విభాగంలో జి.సాయి యశ్వంత్ (8వతరగతి), జె.రవితేజ, కె.ప్రశాంత్ (9వ తరగతి), బి.అజయ్ (10 వతరగతి) ఉన్నారు. వీరు వచ్చే నెల 6 నుంచి 10 వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో జరిగే జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారు. వీరిని ప్రధానోపాధ్యాయులు ఎం.భారతి, పీఈటీ ఎస్‌కె.రాజ్‌మహ్మద్, మాస్టర్ జితేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

20న ఉమ్మడి జిల్లాలో ఎస్‌జీఎఫ్‌టీటీ జట్ల ఎంపిక పోటీలు

ఆదిలాబాద్‌స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని ఆర్యభట్ట ఇంటర్నేషనల్ స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఉమ్మడి జిల్లా స్థాయి అండర్–14, అండర్–17 బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కార్యదర్శులు విషయాన్ని గమనించాలని, క్రీడాకారులు నిర్ణత సమయానికి ఆధార్‌కార్డు, బోనాఫైడ్ సర్టిఫికెట్‌తో నేరుగా పోటీల కన్వీనర్ శ్రీవర్ధన్‌రెడ్డిని సంప్రదించాలని, వివరాలకు సెల్: 7702095200కు ఫోన్ చేయవచ్చాన్నారు.

పాపన్నగౌడ్ ఆశయాలు సాధిద్దాం


పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

- గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కేసరి ఆంజనేయులుగౌడ్
- ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

ఆసిఫాబాద్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆయశ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలంగాణ గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. పాపన్నగౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మూడున్నర శతాబ్దాల క్రితమే పాపన్న గౌడ్ దళిత, బడుగువర్గాలను ఏకం చేసి వరంగల్, భువనగిరి, గోల్గొండ కోటలతోపాటు 35 కోటలను జయించి, సామ్రాజ్యాన్ని పరిపాలించారని గుర్తుచేశారు. పాపన్నగౌడ్ చరిత్రను విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గీత కార్పొరేషన్‌కు రూ.10 వేల కోట్లు కేటాయించి, వృత్తిని ఆధునికీకరించాలన్నారు. ఈత, తాటి, ఖర్జూర తోటల పెంపకానికి జీవో 560 ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాగౌడ్, ప్రవీణ్‌గౌడ్, రవీందర్‌గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఖాండ్రే విశాల్, ఎమ్మార్పీఎస్ నాయకుడు రేగుంట కేశవరావు మాదిగ, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడ్తల మల్లయ్య, ఆరె సంఘం నాయకుడు సాంగ్డే జీవన్, కేదారిగౌడ్, ఆదివాసీ సంఘం నాయకుడు సూరు మాస్టర్ పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు


సామూహిక వ్రతాల్లో మహిళలు

ముథోల్: బాసర శ్రీజ్ఞానసరస్వతి అమ్మవారి సన్నిధి లో శుక్రవారం మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్ర తాలు ఆచరించారు. శ్రావణ శుక్రవారం చివరిరోజు కావడంతో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్రదేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయ ఆధ్వర్యంలో ఏటా సా మూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్నామని ఆలయాధికారులు తెలిపారు. 70మంది మహిళలతో వ్రతంలో పాల్గొన్నారు. ఆలయాధికారి సుధాకర్‌రెడ్డి, ఏఈవో గంగాశ్రీనివాస్, సూపరింటెండెంట్ సాయిలు, గిరిధర్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల రద్దీ



ముథోల్: బాసర అమ్మవారి దర్శనం కోసం శుక్రవారం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. శ్రావణ చివరి శుక్రవారం కావడంతో భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అమ్మవారి అక్షరాభ్యాస మండపంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. రూ.3లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

మెలకువలతోనే పంటలకు మేలు

- సాక్షి 'ఫోన్‌ఇన్'కు రైతుల నుంచి విశేష స్పందన
- ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వందకు పైగా కాల్స్
- రైతుల సందేహాలను నివృత్తి చేసిన శాస్త్రవేత్తలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు సుధాన్షు, శ్రీధర్ చౌహాన్

ఆదిలాబాద్‌టౌన్: సాగులో మెలకువలు పాటిస్తే పంటలకు మేలు జరగడంతో పాటు రైతులు లాభపడుతారని ఆదిలాబాద్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త, శాస్త్రవేత్త డాక్టర్ సుధాన్షు, వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్‌చౌహాన్, ఆదిలాబాద్ ఏడీఏ పుల్లయ్య తెలిపారు. పంటల్లో సస్యరక్షణ చర్యలపై శుక్రవారం 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమంలో రైతులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానాలిచ్చారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలోని రైతులు వంద మందికి పైగా ఫోన్లు చేసి సాగులో తమకున్న సందేహాలపై అడిగి తెలుసుకున్నారు. పత్తి, సోయా, వరి, కందులు, ఇతర పంటలకు సంబంధించి ఎలాంటి ఎరువులు వాడాలి, కీటక నాశనానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఏయే మందులు పిచికారీ చేయాలి, అధిక దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సి మెలకువలపై రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరువాక కేంద్రంలో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించాల్సి ఉండగా, సమయం దాటిన తర్వాత కూడా ఫోన్ కాల్స్ రావడంతో మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమాన్ని కొనసాగించారు. శాస్త్రవేత్తలు రైతులకు ఓపికగా సలహాలు, సూచనలు అందించారు. జిల్లాలో పత్తి పంటపై రసం పీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. తామర పురుగులు, పిండినల్లి వల్ల పంటనష్టం ఎక్కువగా జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇంకా ఏమైనా సందేహాలుంటే రైతులు సెల్: 99896 23816, 94411 67821ను సంప్రదించవచ్చని సూచించారు.

ప్రశ్న: పత్తి పంట ఎదగడం లేదు. తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి..?
–పెద్దింటి రాజన్న, అక్కిపెల్లి చెన్నూర్; నరేశ్, జన్కాపూర్

జవాబు: ఎకరానికి 20 కిలోల యూరియా, పన్నెండు కిలోల మ్యూరెటాఫ్ పోటాష్ కలిపి వేళ్ల దగ్గర వేసుకోవాలి. 13–0–45ను 200 లీటర్ల పిచికారీ చేసుకోవాలి.

ప్రశ్న: పత్తిలో గులాబి పురుగు నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి?
– సత్యనారాయణ సాయిలింగి, తలమడుగు; శ్రీనివాస్, బజార్‌హత్నూర్

జవాబు: గులాబి రంగు పురుగు ఉధృతిని గమనించేందుకు ఎకరానికి 8 నుంచి 10 వరకు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. మూడు రోజుల పాటు ఉధృతిని గమనిస్తుండాలి. బుట్ట లోపల రెక్కల పురుగులు ఎనిమిది కంటే ఎక్కువగా ఉన్నట్లయితే ఆ స్థాయి ఆర్థిక స్థాయి దాటిందని నిర్ధారించవచ్చు. వీటి నివారణకు వేప నూనె 1500 పీపీఎం మోతాదులో ఒక లీటరు చొప్పున థయోడికార్బ్ 300 గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవాలి. రాలిన మొగ్గలు, పూత ఏరివేసి నాశనం చేయాలి.

ప్రశ్న: పత్తిలో పిండినల్లికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి?
– దేవిదాస్ చౌహాన్, నార్నూర్; మహేందర్, సాంగిడి (బేల); కిరణ్, ఎల్లూరు; శ్యాంరావు, సైద్‌పూర్(బేల)

జవాబు: పొల్లం గట్లపై ఉన్న తుత్తురు బెండ, అవలి బెండ, వయ్యారిభామ కలుపు మొక్కలు లేకుండా తొలగించాలి. పిండినల్లి ఆశించిన పంట మొక్కలను భూమిలో పాతి పెట్టాలి. నివారణకు ట్రోఫినోపాస్ 50 ఈసీ 400 ఎం.ఎల్., డైక్లోరువాస్ 200 ఎం.ఎల్., జిగురు 200 గ్రాములు కలిపి పిచాకారీ చేసుకోవాలి. లేదా 50 గ్రాముల ఎసిపెట్ 400 గ్రాములు (ఎకరానికి) 200 గ్రాముల జిగురుతో కలిపి పిచికారీ చేయాలి.

ప్రశ్న: పత్తి పూత దశలో ఉంది. పూత రాలకుండా ఏం చేయాలి.?
– గణేశ్ బూర్గుగూడ, ఆసిఫాబాద్; ఎంబడి మధు, మావల; రుప్పల్, గంగాపూర్ (నార్నూర్)

జవాబు: పత్తి పూత రాలకుండా డీఏపీ రెండు నుంచి మూడు కిలోల వరకు రాత్రి నానబెట్టి ఉదయం చెట్టు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి. లేదా నాప్తలిక్ ఎసిటిక్ ఆసిడ్ (ప్లానోఫిక్స్) ఎకరానికి 40 ఎం.ఎల్. పిచికారీ చేయాలి.

ప్రశ్న: పత్తిలో ఎర్రనల్లి నివారణకు జాగ్రత్తలేంటి?
– నాయక్‌రావు, భీమారం..

జవాబు: ఎకరానికి లీటర్ డైకోపాల్ చొప్పున పిచికారీ చేయాలి. లేదా నీటిలో కరిగే గంధపు పొడిని స్ప్రే చేయాలి.

ప్రశ్న: పత్తిలో పచ్చదోమ, తెల్లదోమ, పేనుబంక సోకింది. నివారణకు ఏ మందులు వాడాలి.?
– దశరథ్‌రెడ్డి, ఆనంద్‌పూర్(జైనథ్)

జవాబు: ఫ్లోనాకామిడ్ 80 గ్రాములు (ఉలాల) లేదా ఎసిటామాప్రైడ్ 50 గ్రాములు స్ప్రే చేయాలి.

ప్రశ్న: పత్తిలో పై ముడత కనిపిస్తుంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి?
– గోవర్ధన్, తాంసి; వెంకటేశ్, వడూర్

జవాబు: పత్తిలో వచ్చే పై ముడత తామర పురుగుల వల్ల ఆశిస్తుంది. నివారణకు పిప్రోనిల్ (రిజెంట్) 400 ఎం.ఎల్. స్ప్రే చేయాలి.

ప్రశ్న: పత్తి పంట వేసి రెండు నెలలవుతోంది. మొక్కలు ఎదగడం లేదు.?
– పెద్దింటి రాజు, అక్కపల్లి, చెన్నూర్

జవాబు: పత్తి ఎదగకపోవడానికి జూలైలో వర్షాభావ పరిస్థితులే కారణం. ఆ ప్రాంతంలో తేలికపాడి భూముల వల్ల పంట అనుకున్న విధంగా ఉండదు. 20 రోజుల వ్యవధిలో 25 కేజీల యూరియా, 12 కేజీల పోటాష్ వేసుకోవాలి. లేదంటే నీటిలో కరిగే ఎరువులు మల్టి–కె, ఫాలిఫిల్ పిచికారీ చేసుకోవాలి.

ప్రశ్న: సోయాలో కాండం తొలుచు ఈగ, పెంకు పురుగుల సమస్య తీవ్రంగా ఉంది. నివారణ చర్యలేంటి?
–రాజు, బోథ్

జవాబు: పోరెట్ 10జి గుళికలు ఎకరానికి 4 కిలోలు, లేదా కార్బోఫ్యూరెన్ 3జి గుళికలు 10 కిలోలు, లేదా కొరాజిన్ 60 ఎం.ఎల్. ఎకరానికి పిచికారీ చేసి పురుగుల ఉధృతిని నివారించవచ్చు.

ప్రశ్న: సోయాలో ఆకుతినే లద్దె పురుగు నివారణ ఏం చేయాలి.?
–శ్రీనివాస్, బజార్‌హత్నూర్

జవాబు: విషపు ఎరను తయారు చేసుకోవాలి. తయారు విధానం 10 కిలోల తౌడు, కిలో బెల్లం, అరకిలో ఫ్లొరోపైరిపాస్, మోనోక్రొటోపాస్, లేదా ఫినాల్ మిశ్రమంతో చిన్న, చిన్న ఉండలు చేసి సాయంత్రం చేనులో చల్లాలి. లేదా నోవాల్యూరాన్ 200 ఎం.ఎల్. ఎకరానికి పిచికారీ చేయాలి.

ప్రశ్న: సోయా కాత దశలో ఉంది. అధిక దిగుబడికి ఏం చేయాలి?
–దోనివెల్లి స్వామి, గురుజ

జవాబు: వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే నీటి తడులను ఇవ్వాలి. దీంతో కాయ అభివృద్ధి చెందుతుంది. రెండు నుంచి మూడు కిలోల డీఏపీ రాత్రి నానబెట్టి ఉదయం పిచికారీ చేయాలి. లేదా పాలిఫిడ్ (19–19–19) మల్టి–కె పిచికారీ చేయాలి. గింజ అభివృద్ధి చెందే సమయంలో బూజు (ఫంగస్) వచ్చే అవకాశం ఉంటుంది. వీటి నివారణకు బావిస్టిన్ 200 గ్రాములు, డైథేన్ ఎం–45 ఎకరానికి 500 గ్రాములు, స్యాప్ సిక్సర్ 500 గ్రాములు పిచికారీ చేయాలి.

ప్రశ్న: వరిలో తల కొనలు ఎర్రబడుతున్నాయి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
– శ్రీనివాస్, బెజ్జూర్; వెంకటేశ్, దండేపల్లి

జవాబు: వరి కొనలు పొటాషియం, జింక్ లోపం వల్ల ఎర్రబడుతాయి. నివారణకు 13–0–45 మల్టి–కె ఎకరానికి 2 కిలోలు పిచికారీ చేయాలి. లేదా జింక్ ఎడ్టా కిలో పిచికారీ చేయాలి.

ప్రశ్న: వరిలో ఆకు చుట్టూ పురుగులు, తాటాకు తెగులుకు నివారణేంటి?
–సాదయ్య, నెన్నెల

జవాబు: నాటు వేసిన వారం 10 రోజుల తర్వాత కార్బొఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 10 కిలోలు, లేదా ఫోరెడ్ 10 కిలోల గుళికలు ఎకరానికి చల్లాలి. దీంతో ఆకుముడత నివారించవచ్చు. లేదా క్లోరోఫైరిపాస్ ద్రావణం ఎకరానికి అర లీటరు స్ప్రే చేయాలి.

ప్రశ్న: 45 రోజులు ఉన్న ముదిరిన వరి నారు నాటుకోవచ్చా?
–మేకల సంపత్, శివలింగాపూర్ (చెన్నూర్)

జవాబు: ముదిరిన నారు నాటుకోవచ్చు. కానీ నారు తల కొనలు తుంచి వేయాలి. కుదురికి 5 నుంచి 8 మొక్కలు నాటుకోవాలి. సిఫారు చేసిన ఎరువులను మూడు దఫాలు కాకుండా రెండు దఫాలు వేయాలి. సగం నాటు వేసిన సమయంలో మరో సగం చిరు పొట్ట దశలో వేసుకోవాలి. చదరపు మీటరుకు 45 నుంచి 55 మొక్కలు ఉండేలా చూడాలి.

ప్రశ్న: వరి ఎదుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి..?
–దుర్గాప్రసాద్, తాళ్లపేట (దండేపల్లి), ప్రవీణ్‌కుమార్, యాపలగూడ (కౌటాల)

జవాబు: ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడం, జూలైలో వర్షాలు లేకపోవడంతో వరి ఎదుగుదల లేదు. నివారణకు నత్రజని పోటాషియం వేసుకోవాలి.

ట్రాక్టర్ పల్టీ పడి డ్రైవర్ మృతి


మృతి చెందిన శ్రీనివాస్

రెబ్బెన(ఆసిఫాబాద్): మండలంలోని తుంగెడలో శుక్రవారం ట్రాక్టర్ పల్టీ పడిన ఘటనలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బోయిరి శ్రీనివాస్(20) అనే యువకుడు మృతి చెందాడు. ఎస్సై నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం తుంగెడకు చెందిన జుమ్మిడి ఆనంద్ పొలంకు వీల్స్ కొట్టేందుకు వెళ్లాడు. పనిలో నిమగ్నవగా ఒక్కసారిగా ట్రాక్టర్ పల్టీ పడింది. దీంతో శ్రీనివాస్ చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడికి ఇంకా వివాహం కాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డిష్‌వైర్ రూపంలో కబళించిన మృత్యువు..

- మహిళ మృతి
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

భీమిని(బెల్లంపల్లి): తెల్లవారి వాకిలి శుభ్రపర్చే సమయంలో డిష్ వైర్ రూపంలో మహిళను మృత్యువు కబళించింది. కన్నెపల్లి మండలం ఐతపల్లి గ్రామానికి చెందిన మనబోయిల భాగ్య(46) శుక్రవారం తెల్లవారుజామున వాకిలి శుభ్రం చేసే క్రమంలో తెగి పడి ఉన్న డిష్ వైర్ తీసేందుకు యత్నించగా దానికి విద్యుత్ సరఫరా జరిగి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. నిబంధనలకు విరుద్ధంగా డిష్ యాజమాన్యం 11కేవీ నుంచి ఎల్‌టీ విద్యుత్ స్తంభానికి కరెంట్ ఇచ్చే తీగ వద్ద డిష్ వైర్ కట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈమేరకు సంఘటన స్థలానికి వచ్చిన ఏఈ రవీందర్, లైన్‌మెన్ శ్యాంను గ్రామస్తులు అడగగా శాఖాపరంగా నివేదికలు పంపిస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు రహదారిపై బైఠాయించారు. సమాచారం అందుకున్న ఎస్సై లక్ష్మణ్ అక్కడికి చేరుకొని వారితో చర్చించారు. డిష్ యజమాని జాడి మల్లి కార్జున్, విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేయగా.. కుటుంబానికి న్యాయం చేస్తానని ఎస్సై హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. భర్త రాములు ఫిర్యాదు మేర కు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలి పారు. మృతురాలికి కుమారుడు మహేశ్, కూతుళ్లు లలిత, కవిత ఉన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సర్పంచ్‌లు ఒడ్డెటి అశోక్, జిల్లెడ అశోక్‌గౌడ్, శంకర్ గౌడ్ కోరారు.

పాముకాటుతో యువకుడు మృతి


మృతిచెందిన విలాస్

లక్సెట్టిపేట(మంచిర్యాల): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గారె విలాస్(18) పాము కాటుతో మృతి చెందాడు. గురువారం రాత్రి ఇంటి సమీపంలో కిందపడి నోటి నుంచి నురుసులు రావడంతో పాముకాటు వేసిందని భావించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక సివిల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసినట్లు ఎస్సై సమ్మయ్య పేర్కొన్నారు.

జీవన'చిత్రం'

- తరగని సంపద ఛాయాచిత్రం
- నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే

ఒక్క ఫొటో వెలకొలది భావాల్ని పలికిస్తుంది. చరిత్రను సజీవంగా ఉంచుతుంది. తీపి జ్ఞాపకమై జీవితాంతం అనుభూతిగా మిగులుతుంది. ముందు తరాలకు సత్యాన్ని బోధిస్తుంది. ఉన్నది ఉన్నట్లుగా చూపేది ఫొటో ఒక్కటే.. నేడు ఫొటోగ్రఫీ డే సందర్భంగా 'సాక్షి' దృశ్య మాలిక..

బండెనక బండి కట్టి..



జైపూర్ మండలం వేలాల జాతరకు ఎడ్ల బండిలో వెళ్తున్న గ్రామీణులు

జీప్ సవారీ..



కెరమెరి పచ్చని గుట్టల మధ్య ప్రమాదమని తెలిసినా తప్పదు ఇలాంటి ప్రయాణం

తెల్ల బంగారు లోకం..



జన్నారంలోని చేలో తెల్లబంగారం

ఆకాశమే హద్దు..



మంచిర్యాల జిల్లాలో ఓ చెట్టు వెనక నుంచి ఆకాశాన్ని అందుకునేలా మరో చెట్టు

మేమెవరికీ తీసిపోం..



కెరమెరిలో భవన నిర్మాణ పనుల్లో నిచ్చెన ఎక్కుతున్న మహిళా కూలీలు

సల్లంగ సూడవే గంగమ్మా..




చెన్నూర్‌లో గంగాదేవికి హారతి ఇస్తున్న అర్చకులు

జ్ఞాపకాలు పదిలం..



చెన్నూర్ పుష్కరాల్లో సెల్ఫీ తీసు... అక్కా, తమ్ముడు





జన్నారంలో జింకలపార్కులో వన్యప్రాణులు


మంచిర్యాల మండలంలో వాటర్‌క్యాన్లతో పిల్లల్ని నీటి మడుగులో విసురుతున్న దృశ్యం



కెరమెరి మండలంలో కాలమేదైనా నిషానికి తప్పని పడవ ప్రయాణం



తీపి జ్ఞాపకమై బంధాల్ని
బలపరిచి..
తేట మనసుల్లో
తేనెలొలకబోసి..
బోసినవ్వులకు
చిత్ర రూపమిచ్చి..
చరిత్రపుటలను
సజీవంగా ఉంచి..
మాటలకందని
భావాలను వెల్లడించి..
మూగబోయిన
గొంతుకలను పలికించి..
వాడిపోయిన
మనసులను పరికించి..
వాస్తవాలను
అనునిత్యం పరిశీలించి..
నిజరూపానికి నిలువుటద్దమై..
ఆదర్శానికి ఆత్మవిశ్వాసమై..
వేల భావాల్ని పలికించేది
ఫొటో ఒక్కటే..




కెరమెరి ఘాట్ వద్ద బిడ్డను ఎత్తుకుని చెట్టుపై కూర్చున్న కోతి



తలమడుగు మండలం పల్లె(బి) చెరువు గట్టుపై కొంగ సేద తీరుతూ..

తల...
కొం...





...కుంటున్న



కూలీ పనిలో తల్లి, పక్కనే తన చెల్లిని ఆడిస్తున్న అక్క



బైక్‌పై వెళ్తున్న ఓ సంచార కుటుంబం..



కెరమెరిలో అరటి గెలకు జీవామృతం



పంట పొలాల మధ్య కూత పెడుతూ రైలు



...మడుగు మండలంలో
...డల నడుమ చెరువు



మంచిర్యాల రాముని చెరువులో తన ప్రతిబింబంతో సూర్యుడు



జన్నారంలో నింగిలో, నీటిలో ప్రతిబింబిస్తున్న మోడువారిన చెట్టు





నిర్మల్-ఆదిలాబాద్ 44వ నెంబర్ జాతీయ రహదారి వంకర టింకరగా..



వ్యవసాయ పనుల్లో సాయం చేస్తున్న చిన్నారులు



మంచిర్యాల జిల్లాలో పనులకు వెళ్తున్న కూలీలు



మంచిర్యాల జిల్లాలో బైక్‌తో పత్తి పంటకు గుంటు కొడుతున్న యువకులు



ఉపాధిహామీ పనులకు వెళ్తున్న కూలీలు



నాగోబా ఆలయానికి గంగనీళ్లతో వెళ్తున్న మెస్త్రం వంశీయులు

క్వార్టర్లు ఆర్జీ-2లో..

కేటాయింపు ఆర్జీ-3లో..





ఏళ్ల తరబడి ఖాళీగా ఉంటున్న సింగరేణి క్వార్టర్లు (ఇన్‌సెట్) క్వార్టర్ల సమీపంలో పెరుగుతున్న పాముల పుట్ట

ఇబ్బందులు పడుతున్న కార్మికులు • ఖాళీగా ఉంటున్న సింగరేణి క్వార్టర్లు

పట్టించుకోని సంబంధిత అధికారులు

యైటింక్లయికాలనీ(పెద్దపల్లిజిల్లా): రామగుండం-2 ఏరియాలో క్వార్టర్లు ఏళ్లతరబడి ఖాళీగా ఉంటున్నాయి. కేటాయింపు, నిర్వహణ కూడా సక్రమంగా ఉండడం లేదు. ఆర్జీ-2 పరిధిలోని క్వార్టర్లు యైటింక్లయిన్‌కాలనీ ఉండగా... వాటి కేటాయింపు మాత్రం ఆరు కిలోమీటర్ల దూరంలోని ఆర్జీ-3 ఏరియా అధికారులు చూస్తున్నారు. దీంతో సమన్వయం కొరవడి క్వార్టర్లను వినియోగించుకోలేకపోతున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని సీ-2 వంద క్వార్టర్లు కేటాయింపు ఆర్జీ-3 యాజమాన్యం చూస్తోంది. ఈ క్వార్టర్లలో సుమారు 60పైగా ఏళ్ల తరబడి ఖాళీగానే ఉంటున్నాయి. దీంతో కార్మికేతరులు ఆక్రమించుకుంటున్నారు. ఎస్‌టీ-2 క్వార్టర్లు 1008, సీ-2 వంద, జయశంకర్‌నగర్ ఎండీ 28, టీ-1 వంద, టీ-2 వంద, పదవీ విరమణ పొందిన ఆర్జీ-3 ఏరియా కార్మికుల క్వార్టర్ల కేటాయింపును ఆర్జీ-3 అధికారులే చేపడుతున్నారు. దీంతో అసలు ఎన్ని క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయి? ఎన్ని కేటాయించారు? ఎందుకు ఖాళీగా ఉంటున్నాయి? అని చూసే వారు లేకుండా పోయారు.

ఖాళీగా ఉంటున్న సీ-2 క్వార్టర్లు

యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న సీ-2 టైప్ క్వార్టర్లు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంటున్నాయి. మొత్తం 100 క్వార్టర్లు ఉండగా, అందులో సగానికిపైగా ఖాళీగా ఉన్నాయి. వీటిని సూపర్‌వైజర్ స్థాయి అధికారులకు కేటాయించాల్సి ఉంది. కానీ ఆ స్థాయి అధికారులు ఆ క్వార్టర్లపట్ల విముఖత చూపుతున్నారు. కాలనీలో ఉన్న షిర్కే, టీ-1, టీ-2 టైపు క్వార్టర్లు కూడా చాలా వరకు ఖాళీగానే ఉంటున్నాయి.

నిబంధనల పేరుతో..

సీ-2 టైపు క్వార్టర్లు సూపర్‌వైజర్ స్థాయి అధికారులకు కేటాయించాలని నిర్ణయించుకున్నారు. కానీ ఆ కేడర్ అధికారులు సుముఖంగా లేరు. క్వార్టర్లు ఖాళీగానే ఉంచుతున్నారు తప్ప మరో డిజిగ్నేషన్‌కు ఇచ్చేందుకు చొరవ చూపడం లేదు. క్వార్టర్లలో ఎవరూ ఉండకపోవడంతో కిటికీలు, ఇతర సామగ్రి చోరీకి గురవుతున్నాయి. ఈవిషయంలో అధికారులు నిర్ణయం తీసుకొని తర్వాత డిజిగ్నేషన్‌కు కేటాయించి క్వార్టర్లు ఖాళీగా లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. కొన్ని క్వార్టర్లు ఖాళీగా ఉండటంతో పక్క క్వార్టర్లలో ఉన్న వారు కూడా ఒకింత ఇబ్బందులకు గురవుతున్నారు.

తరచూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం



క్వార్టర్లు ఖాళీగా లేకుండా తరచూ క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. ఎందుకో సీ-2 క్వార్టర్లలో ఉండేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుని అన్ని డిజిగ్నేషన్లకు ఈ క్వార్టర్లు కేటాయించేలా చూస్తాం. ఫోర్‌మెన్ ట్రైనీ, ఓవర్‌మెన్ ట్రైనీలకు సీ-2 క్వార్టర్లు కేటాయిస్తున్నాం. కాలనీలోని మిగితా ఖాళీ క్వార్టర్లు గుర్తించి వాటిని కూడా కేటాయించేలా కౌన్సెలింగ్ ఏర్పాటు చేస్తాం.

–సాల్మన్‌రాజ్, ఆర్జీ-3 అధికార ప్రతినిధి

పెరిగిన ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు

- ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి యాజమాన్యం
- 14,921 మందికి లబ్ధి

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం): సింగరేణిలో వివిధ విభాగాలకు అనుబంధంగా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్ కార్మికులకు) కేంద్ర ప్రభుత్వం సవరించిన కనీస వేతనాలు పెరిగాయి. పెరిగిన వేతనాలు జనవరి 19 నుంచి అమలు జరపాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ శుక్రవారం ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణిలోని సివిల్, హౌస్‌కీపింగ్, గెస్ట్ హౌస్‌లు, ఫారెస్ట్రీ, సెక్యూరిటీ, మైనింగ్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న 14,921 మందికి లబ్ధి చేకూరుతుంది. దీంతో సింగరేణి సంస్థకు నెలకు రూ.207 కోట్ల భారం పడనుందని తెలిపారు. ఇప్పటి వరకు అన్‌స్కిల్డ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనం కింద రోజుకు రూ.313.25 చెల్లిస్తుండగా, కొత్త వేతనాల ప్రకారం రూ.350కి పెరగనుంది. అదేవిధంగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు పాత వేతనం రూ.330.64కు కొత్తవేతం రూ.494 చెల్లించనున్నట్లు తెలిపారు. దీనిపై విధివిధానాలు త్వరలో విడుదల చేయనున్నామని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనం కోసం కొన్ని రోజులుగా ఆందోళన చేశారని, వారి పోరాటానికి ఫలితం లభించిందని ఈ సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు కాంట్రాక్ట్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.



సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్

బీఎంఎస్ పోరాట ఫలితమే సర్క్యులర్

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం):: సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలతో పాటు మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులను పెంచుతూ సర్క్యులర్ జారీ చేసిందని ఆ సంఘం అధ్యక్షుడు చింతల సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైపవర్ కమిటీ వేతనాలు సైతం సింగరేణిలో అమలయ్యేలా బీఎంఎస్ పోరాడుతుందన్నారు. మహిళలకు గతంలో మూడు నెలలు ఉన్న ప్రసూతి సెలవులను 6 నెలలకు పెంచాలని గత ఏడాది అక్టోబర్ నుంచి యాజమాన్యాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించినందుకుగాను యాజమాన్యానికి, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, బీజేపీ శాసనసభాపక్ష నాయకులు కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పి.మాధవ్‌నాయక్, కార్పొరేట్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్, డి.బాబూరావు, కె.ఓదయ్య, ఇ.చంద్రశేఖర్, కమల్‌సింగ్, బండా కుమారస్వామి, మోహన్‌రావు, వీరయ్య, సాంబయ్య, బండా కోటి, ఏరియా కమిటీ సభ్యులు ఎస్.డి.యాకుబుద్దీన్, రాంచందర్ పాల్గొన్నారు.

వర్షంతో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

- రీజియన్‌లో 12 వేల టన్నుల ఉత్పత్తికి అంతరాయం
- నిలిచిపోయిన 60 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం): శుక్రవారం తెల్లవారు జాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా కొత్తగూడెం రీజియన్‌లో 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి విఘాతం ఏర్పడింది. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీలో 13 వేల టన్నుల ఉత్పత్తికి 10 వేల టన్నుల ఉత్పత్తి జరిగింది. కొత్తగూడెంలోని 7.500 టన్నులకు 4,500, అదేవిధంగా మణుగూరు ఏరియాలో 16 వేల టన్నులకు కేవలం 11 వేలు ఉత్పత్తి అయింది. జేవీఆర్‌ఓసీలో రోజువారి జరగాల్సిన 60 వేల క్యూబిక్ మీటర్ల ఓబీకి 40 వేల క్యూబిక్ మీటర్ల పనులు జరిగాయి. జీకేఓసీలో 10 వేల క్యూబిక్ మీటర్ల ఓబీకి, మణుగూరులో 10 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు నిలిచిపోయాయి. రీజియన్‌లో సుమారు 18 సెంటీమీటర్ల వర్షం పాతం నమోదయింది. శుక్రవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా క్వారీలోని హాల్‌రోడ్డు బురదమయంగా మారాయి. అధికారులు సిబ్బందితో రోడ్లను చదును చేయిస్తున్నారు. క్వారీలలో చేరిన వర్షం నీటిని ప్లాన్‌టూన్ పంపుల ద్వారా తొలగిస్తున్నారు.




జీకేఓసీలో నీరు చేరిన దృశ్యం

భూపాలపల్లిలో...

కోల్‌బెల్ట్(భూపాలపల్లిజిల్లా): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గని (కేటీకే ఓసీపీ-1)లోకి నీరు భారీగా చేరింది. దీంతో పని స్థలాల్లోకి నీరు చేరినందున శుక్రవారం ఉత్పత్తి నిలిచింది. పని స్థలాలకు వెళ్లే బెంచ్‌లు బురదగా మారగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచాయి. నీటిని తోడేందుకు అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు. పని స్థలాల్లో నీరు చేరటం వల్ల 5 వేల ఉత్పత్తికి విఘాతం కలిగింది. బంకర్ల వద్ద నీరు చేరింది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.


కేఓసీ పిట్-1లో టవర్ లైట్లు

టేకులపల్లి(భద్రాద్రికొత్తగూడెం): ఇల్లెందు ఏరియా సింగరేణి కాలరీస్ పరిధిలోని కోయగూడెం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు పిట్-1లో యాజమాన్యం రెండు అధునాతన టవర్ లైట్లు ఏర్పాటు చేసింది. ఒక్కో టవర్ వ్యవస్థ ధర. 15లక్షలు. పిట్-1 క్వారీలో ఒకటి, డంపింగ్ యార్డు మరొకటి ఏర్పాటు చేశారు. 16 మీటర్ల ఎత్తు వరకు పెంచుకోవచ్చు. వెలుగు 400 మీటర్ల దూరం వరకు విరజిమ్ముతుంది. ఒక్కో టవర్‌కు 12 నుంచి 15 లైట్ల వరకు అమర్చుకోవచ్చు. జనరేటర్ సాయంతో పనిచేసే ఈ లైట్లను ఒక చోట నుంచి మరొచోటకు సులభంగా తరలించేందుకు చక్రాలు అమర్చారు. రక్షణ కోసం ఈ టవర్లు ఏర్పాటు చేసినట్లు పీఓ తెలిపారు.



రాత్రి వేళలో వెలుగులు విరజిమ్ముతున్న లైటింగ్ టవర్ (ఇన్‌సెట్) కేఓసీ పిట్-1 డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన లైటింగ్ టవర్


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా, చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిరగిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి





వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – నేనే రాజు నేనే మంత్రి
మయూరి – నిన్నుకోరి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) –
లై



ఆలయాల్లో శ్రావణ పూజలు

మంచిర్యాలఅర్బన్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, రుద్రాభిషేకాలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు భట్టచార్య, నరహరి, బాలక్రిష్ణ శర్మ పాల్గొన్నారు.

Zone Guide

రేపు మేరు సంఘం జిల్లా ఎన్నికలు

మంచిర్యాలక్రైం: ఈ నెల 20న మేరు సంఘం జిల్లా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ మంథెన గట్టయ్య, జిల్లా అధ్యక్షుడు నాంపల్లి ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మేరు సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మేరు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

23న ఏఐకేఎస్ సమావేశం

మంచిర్యాలక్రైం: ఈనెల 23న నిర్మల్ జిల్లా భైంసాలో ఏఐకేఎస్(అఖిల భారత రైతు కూలీ సంఘం) సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి రత్నం తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు ఆత్మహత్యలు, పంటలకు గిట్టుబాటు ధర తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు వెల్లడించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు పంచగవ్య వైద్య శిబిరం

మంచిర్యాలసిటీ: పట్టణంలోని సెవెన్‌హిల్స్ పాఠశాలలో రేపు ఉచిత పంచగవ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల గోరక్ష సమితి అధ్యక్షుడు రజనీష్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు కన్యకాపరమేశ్వర ఆలయంలో ప్రవచనాలు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వర ఆలయంలో ఈనెల 20న సుగునానంద స్వామివారి ప్రవచనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఎంఆర్ టీకా వేసుకున్నామోచ్..



జన్నారంలో టీకా వేయించుకున్నట్లు సర్టిఫికెట్ చూపుతున్న విద్యార్థులు

జన్నారం: ఎంఆర్ వ్యాక్సినేషన్ మండలంలో శుక్రవారం రెండో రోజు కొనసాగింది. స్థానిక శ్రీకృష్ణవేణి, ఏఆర్ఎస్, జయరాణి, పొన్కల్ పీఎస్, కిష్టాపూర్ హైస్కూల్, కేజీబీవీ కిష్టాపూర్, కవ్వాల్ ఆశ్రమ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. శ్రీకృష్ణవేణి పాఠశాలలో పొన్కల్ సర్పంచ్ అనసూయ, ఎంపీడీవో శివకృష్ణ, వైద్యాధికారి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో టీకాలు ప్రారంభించారు. రెండో రోజు 2800 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు వైద్యాధికారి క్రాంతికుమార్ తెలిపారు.

నస్పూర్: శ్రీరాంపూర్‌లోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు అందజేశారు. ఆయా చోట్ల ఏఎన్ఎంలు వజ్ర, దయామణి, కవిత, గంగమ్మ, విజయ, అనిత, రజిత, త్రివేణి పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి



పోస్టర్లు విడుదల చేస్తున్న తహసీల్దార్, నాయకులు

జన్నారం: వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని తహసీల్దార్ మనోహర్ రావు కోరారు. జైభారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల వాడకంపై ఏర్పాటు చేసిన పోస్టర్‌ను శుక్రవారం తహసీల్దార్ ఆవిష్కరించి మాట్లాడారు. మట్టి వినాయకులతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జైభారత్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీం, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, మండల నాయకులు జ్యోతి, భూమచారి, శ్రీనివాస్, రాజన్న, రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాపన్నగౌడ్ జయంతి

జన్నారం: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిపారు. కలమడుగు గ్రామంలోని వివేకానంద పాఠశాల ఆవరణలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు వొల్లాల నర్సగౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు పొడేటి మల్లేశ్‌గౌడ్ సర్వాయ్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండపై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జన్నారంలో త్వరలో విగ్రహం కొసం భూమిపూజ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు నారాయణగౌడ్, ఉయ్యాల రాజగౌడ్, నాయకులు బి.నర్సగౌడ్, భూమగౌడ్, సత్యగౌడ్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

మంచిర్యాలక్రైం: ఛత్రపతి సాహూ మహరాజ్ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి అంజయ్యగౌడ్, ఛత్రపతి సాహూ



జన్నారం: నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు

మహరాజ్ సంఘర్షణ సమితి అధ్యక్షుడు ఆరే శ్రీనివాస్, నాయకులు ఇండ్ల కిరణ్‌కుమార్, మధూకర్, శ్రీనివాస్, రవీందర్, సాయితేజ, నరేష్, ప్రశాంత్, నవీన్ గౌడ్, రమేశ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక బస్టాండు వద్ద పాపన్నగౌడ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు స్వామిగౌడ్, చంద్రగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, రవిగౌడ్, సత్యగౌడ్, గంగరాజం, రాజగౌడ్, మల్లగౌడ్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కోసం సంతకాల సేకరణ

జన్నారం: మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తునే వచ్చి మద్దతుగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నీరటి రాంప్రసాద్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో డిగ్రీ కళాశాల లేక చాలా మంది విద్యార్థులు ఇంటర్ తర్వాత చదువు మానేస్తున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు



సంతకాలు సేకరిస్తున్న సంఘం నాయకులు

స్పందించి జన్నారంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌టీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు రాకేశ్, నాయకులు అజ్మత్‌ఖాన్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని సబ్బెపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు స్థానికుడు పూస్కూరి వరప్రసాద్‌రావు శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ అందజేశారు. విద్యార్థులకు శుద్ధ నీటిని అందించేందుకు ఈ ప్లాంట్ అందజేసినట్లు దాత వరప్రసాద్‌రావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తమ్మ, ఎంపీటీసీ సంధ్యారాణి, ఎస్ఎంసీ



చైర్మన్ సుధాకర్, తహసీల్దార్ మోహన్‌రెడ్డి, హెచ్ఎం రమేశ్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

- రూ. 6918 నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం

మంచిర్యాలక్రైం: పట్టణంలోని రామక్రిష్ణ లాడ్జిలో గురువారం రాత్రి పేకాట ఆడుతున్న 9 మంది యువకులను మంచిర్యాల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లాడ్జిలో పేకాట ఆడుతున్నారన్న పోలీస్ మిత్ర వాలంటరీల సమాచారం మేరకు ఎస్సై శ్రీనివాస్‌యాదవ్ తనిఖీలు చేశారు. ఈ క్రమంలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 6918 నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాదినం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు వెల్లడించారు.

కేజీబీవీలో సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలోని పడ్తనపల్లి కస్తూరిబాలో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు దుంపల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బెడ్‌షీట్స్, యూనిఫాం, ట్రంక్ పెట్టెలు, ఫర్నీచర్, ఆట సామగ్రి ఇంకా అందలేదన్నారు. ఇప్పటికైనా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు చేపడతామన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు తిరుపతి, నాయకులు దిలీప్, చిన్న, అంజి, నవీన్ పాల్గొన్నారు.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.





మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ   2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్   4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్   2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా   2) జపాన్
   3) భారత్   4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డెరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా   2) ఇథియోపియా
   3) ఈజిప్ట్   4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్జ్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్   3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్జ్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా   3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా–సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ   2) గోదావరి
   3) నర్మద   4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ   2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ   4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా   2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్   4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్   2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్   4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్   2) జర్మనీ
    3) కెనడా   4) జపాన్
16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్   2) జమ్ము–కశ్మీర్
    3) హరియాణా   4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా   2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్   4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ   2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్   4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్   2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో   4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా   4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్   3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్   2) ఇటలీ
    3) స్పెయిన్   4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్   2) దక్షిణ కొరియా
    3) స్వీడన్   4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1   2) 7.5
    3) 8.1   4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా   2) అమెరికా
    3) జర్మనీ   4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్   2) యూకే
    3) జపాన్   4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా   2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్   4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో   2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్   2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా   4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్   2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్   4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా   2) ఇంగ్లండ్
    3) భారత్   4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా   4) చతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్   2) భారత్
    3) బంగ్లాదేశ్   4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా   2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా   4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ–2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ.   2) 500 కి.మీ.
    3) 700 కి.మీ.   4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.
1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered





Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful

34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2



పునరావాసం ఊసేది?

- ఓసీలో బొగ్గు బయటపడినా.. నిర్వాసితులకు ప్రత్యామ్నాయ చర్యలు కరువు
- అనువైన స్థలం చూపడంలో రెవెన్యూ అధికారులు విఫలం



పగుళ్లు బారిన ఇంటిని చూపుతున్న బాధితుడు

కాసిపేట(బెల్లంపల్లి): ఓపెన్‌కాస్టు పనులు ప్రారంభానికి ముందే భూసేకరణతో పాటు గ్రామస్తులతో మాట్లాడి పునరావాసం కల్పించాల్సి ఉంది. అయితే నేటికి పునరావాసం లేకుండానే యాజమాన్యం ఓసీ పనులు ప్రారంభించింది. కళ్యాణిఖని ఓసీలో బొగ్గునిల్వలు సైతం బయటపడటంతో యాజమాన్యం మరో పదిరోజుల్లో కోల్‌హ్యాండ్లింగ్‌ప్లాంట్(సీహెచ్‌పీ), అంతర్గతరోడ్డు నిర్మాణం పూర్తిచేసుకొని ఉత్పత్తి తీయనున్నారు. ప్రాజెక్టులో భాగంగా మండలంలోని దుబ్బగూడెం, గోండుగూడ నిర్వాసిత గ్రామాలుగా మారనున్నాయి. దుబ్బగూడెంలో సుమారు 180 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నాయి. రెండేళ్లుగా యాజమాన్యం, రెవెన్యూ అధికారులు దుబ్బగూడెం ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చలు జరిపారు. మెరుగైన పరిహారంతో పాటు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే నిధులు కాకుండా ప్రతిఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇల్లు కట్టించాలని, మందమర్రి, మంచిర్యాల శివారులలో స్థలం కేటాయించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. దీంతో అధికారుల సూచన మేరకు గ్రామస్తులు పలుచోట్ల కాలనీ కోసం స్థలం పరిశీలించారు. గ్రామస్తులకు నచ్చినచోట స్థలం వీలుకాక పోవడం, అధికారులు చూపిన చోట గ్రామస్తులు ఇష్టపడక పోవడంతో సమస్య కొలిక్కి రావడం లేదు. ఈక్రమంలో 10 నెలల క్రితం యాజమాన్యం ఓసీ పనులు ప్రారంభించింది. అధికారుల అంచన మేరకు ఆగస్టులో బొగ్గు ఉత్పత్తి సాధిస్తామని తెలుపగా బొగ్గు నిల్వలు మాత్రం ఇప్పటికే బయటపడ్డాయి. పనులు మూసివేసిన కేకే–2 గని ప్రాంతంలో ప్రతిరోజు మధ్యాహ్నం మూడు గంటల తరువాత జరిగే పేలుళ్లతో దుబ్బగూడెం శివారులోని గృహాలు పగుళ్లు బారుతున్నాయని, పనులు విస్తరిస్తే తమ పరిస్థితి ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఆదేశించినప్పుడే రెవెన్యూ అధికారులు వచ్చి స్థలం ఎంపికకు గ్రామస్తులతో మాట్లాడి తర్వాత మళ్లీ కనిపించడం లేదని వాపోతున్నారు. తమను ఇబ్బందులకు గురిచేయకుండా ముందస్తుగా సమస్యలు పరిష్కరించి మెరుగైన ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని వారు కోరుతున్నారు.

ఇండ్లన్నీ పగుళ్లు బారుతున్నాయి



ఓపెన్‌కాస్టు నిర్మాణంలో భాగంగా జరుగుతున్న బ్లాస్టింగ్‌లతో ఇండ్లన్నీ పగుళ్లు బారుతున్నాయి. ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల మధ్య పేలుళ్లు జరుగుతున్నాయి. పనులు విస్తరిస్తే పరిస్థితి మరింత ఆధ్వానంగా మారుతుంది. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించి మాకు పునరావాసం కల్పించాలి.

- జాడి రాజ్‌కుమార్, గ్రామస్తుడు

ప్రభుత్వమే డబుల్‌బెడ్‌రూం కట్టించాలి



ఓసీ నిర్వాసిత గ్రామంగా మారనున్న దుబ్బగూడెం గ్రామస్తులందరికీ ప్రభుత్వమే డబుల్ బెడ్‌రూం నిర్మించి ఇవ్వాలి. పనులు ప్రారంభమై ఉత్పత్తి మొదలవుతున్నా.. మమ్ములను అధికారులు పట్టించుకోవడం లేదు. మరికొన్ని రోజులు గడిస్తే తీవ్ర ఇబ్బందులు వస్తాయి. వెంటనే అనువైన చోట స్థలం కేటాయించి అన్ని సౌకర్యాలు కల్పించాలి.

- రమేశ్, గ్రామస్తుడు

పలుమార్లు చర్చించాం..



పునరావాసం విషయమై రెవెన్యూ అధికారులతో కలిసి దుబ్బగూడెం గ్రామస్తులతో ఇప్పటికే పలుమార్లు చర్చించినాం. అనువైన స్థలం కూడా చూపించాం. రెవెన్యూ అధికారులు అదే పనిమీద ఉన్నారు. బ్లాస్టింగ్‌ల తీవ్రత ఉందనడంలో వాస్తవం లేదు. వీలైనంత త్వరగా స్థలం కేటాయించి సమస్య పరిష్కరించేందుకు యాజమాన్యం, ప్రభుత్వం కృషి చేస్తుంది.

- రామ్మూర్తి, కేకే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్

డిప్లొమా హోల్డర్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు

శ్రీరాంపూర్(మంచిర్యాల): సింగరేణిలో మైనింగ్ డిప్లొమా హోల్డర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ రీజియన్ సెక్రెటరీ వంగరి రాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన శ్రీరాంపూర్‌లో మైనింగ్ స్టాఫ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. జేఎంఈటీ, ఓవర్‌మెన్, మైనింగ్ సర్దార్, షాట్‌ఫైరర్‌గా చేస్తున్న మైనింగ్ డిప్లొమా హోల్డర్లు సంఘటితమై వారి హక్కులు సాధించుకోవాలన్నారు. టీబీజీకేఎస్ గెలిచిన తరువాత జేఎంఈటీలకు తప్పుడు అగ్రిమెంట్లు చేశారన్నారు. బి గ్రేడ్ ప్రమోషన్ రెండేళ్ల నుంచి ఐదేళ్లకు పెంచడం జరిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో ఎంతో కీలకంగా వ్యవహరించే వారి విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వారి డిమాండ్లపై చర్చించి సాధన కోసం పోరాట కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఇందు కోసం ఈ నెల 20న సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్‌లో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే సమావేశానికి ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య, ప్రధాన కార్యదర్శి వీ సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య హాజరుకానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ బ్రాంచీ సెక్రెటరీలు సారేందర్, గొర్రె నర్సయ్య, ఫిట్ సెక్రెటరీలు శాంతయ్య, చంద్రశేఖర్, నారాయణ, భిక్షపతి, మనోహర్‌రెడిడ, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

బొగ్గు రవాణాలో సీఎస్పీ మరో రికార్డు



రామకృష్ణాపూర్ సీఎస్పీ

రామకృష్ణాపూర్(చెన్నూర్): మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సీఎస్పీ బొగ్గు రవాణాలో మరో రికార్డు నమోదు చేసింది. అత్యధిక వ్యాగన్లలో బొగ్గు సరఫరా చేసి సింగరేణిలోనే రికార్డు సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరం 2016 ఏప్రిల్ నుంచి ఆగస్టు 17, 2017 వరకు 245 ర్యాక్‌ల ద్వారా 9,67000 టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2017 నుంచి ఆగస్టు 17 వరకు కేవలం మూడు నెలల్లోనే 252 ర్యాక్‌ల ద్వారా 10 లక్షల 600 టన్నుల బొగ్గు డిస్పాచ్ చేసి రికార్డు తిరగరాసింది. 40 ఏళ్లలో ఇంత పెద్దమొత్తంలో బొగ్గు రవాణా చేయటం ఇదే మొదటిసారి కావడం విశేషం. బొగ్గు సరఫరాలో వరుస రికార్డులు సృష్టిస్తున్న సీఎస్పీ ఉద్యోగులను ఎస్ఈ సురేశ్, పిట్ కార్యదర్శి జె.శ్రీనివాస్ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు.

న్యూస్ బాక్స్

ఏఐటీయూసీలో పలువురి చేరిక

శ్రీరాంపూర్(మంచిర్యాల): ఆర్కే 7 గనికి చెందిన పలువురు కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. గనిపై శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో బ్రాంచి సెక్రెటరీ కొట్టె కిషన్‌రావు సమక్షంలో 20 మంది ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐటీయూసీ సిద్ధాంతాలకు ఆకర్షితులై నేడు అనేక మంది యూనియన్‌లో చేరుతున్నారన్నారు. యూనియన్‌లో చేరిన వారిలో బొడ్డు అరుణ్, మధూకర్, సత్యనారాయణ, రాజయ్య ఉన్నారు. ఫిట్ సెక్రెటరీ నెరువట్ల మల్లేశ్, ఉపాధ్యక్షుడు కోడి వెంకటేశం, అసిస్టెంట్ సెక్రెటరీ దేవరకొండ లింగయ్య, పెద్దన్న, ప్రతాప్, దుబ్బగౌడ్ పాల్గొన్నారు.

ఓసీపీ ఉద్యోగులకు పదోన్నతులు

శ్రీరాంపూర్(మంచిర్యాల): శ్రీరాంపూర్ ఓసీపీలో ఉద్యోగులకు ఎస్ఎల్పీ పదోన్నతులు కల్పించారు. గనిపై శుక్రవారం గనిపై నిర్వహించిన కార్యక్రమంలో ఈ పదోన్నతుల కాపీలను జీఎం సుభాని చేతుల మీదుగా సంబంధిత ఉద్యోగులకు అందించారు. అనంతరం ఉత్పత్తిలో అధిక ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించామని తెలిపారు. అనంతరం పీఓ కవీంద్రుడు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, డీజీఎం చిత్తరంజన్, మేనేజర్ కేవీఎన్ రెడ్డి, రక్షణాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు మల్లారెడ్డి, సత్యనారాయణ, సంక్షేమ అధికారి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ పంపిణీ..

ఓసీపీలో ఎస్ఈగా పని చేస్తున్న ఎస్. శ్యాంసుందర్‌రావు కుమార్తె గిరీష్మాసాయికి మెరిట్ స్కాలర్ షిప్‌ను అందించారు. ఉస్మానియా కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్న గిరీష్మాసాయికి కంపెనీ యేటా స్కాలర్ షిప్ అందిస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది వచ్చిన రూ.10 వేల చెక్కును శ్యాంసుందర్‌రావుకు అధికారులు అందించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఎమ్మెస్ ఎస్‌అండ్‌పీసీ కమిటీ

శ్రీరాంపూర్(మంచిర్యాల): హెచ్ఎమ్మెస్ యూనియన్ ఎస్‌అండ్‌పీసీ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. సెంట్రల్ కమిటీ సభ్యుడిగా కల్లపల్లి శంకర్, రీజియన్ కమిటీ సభ్యుడిగా యేసు అంజనేయులు, చీఫ్ అడ్వయిజర్‌గా సీహెచ్ మల్లారెడ్డి, ఫిట్ సెక్రెటరీగా బుట్ట భూమయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీగా ఎండీ గులామ్‌హైమొద్దీన్, చీఫ్ ఆర్గనైజర్‌గా సల్లా రమేశ్, జాయింట్ సెక్రెటరీలుగా తోట సతీశ్, కుంటాల శ్రీనివాస్, భీమిని చంద్రమౌళీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా రాంశెట్టి సతీశ్, మంగళ శ్రీనివాస్, వాసాల సంపత్‌కుఆమర్, సీహెచ్ బాపు, శేర్ల కుమార్, పాదం రవి, గంట రాజయ్య, లక్ష్మారెడ్డి, షిఫ్ట్ సెక్రెటరీలుగా పూదరి సాంబయ్య, తిరుపతి, బూర్ల సదానందం, ట్రెజరర్‌గా యుగందర్ ఎన్నికైనట్లు బ్రాంచి సెక్రెటరీ పేరం రమేశ్ తెలిపారు.

పెరుగుతున్న జ్వరపీడితులు

- ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వేడుకోలు
- ఆర్థిక స్తోమత లేక ఆస్పత్రికి దూరం
- చెత్త, చెదారాలతో నిండిన పల్లె పరిసరాలు



జ్వరంతో మంచం పట్టిన యువతి



గ్రామంలో జ్వరంతో యువకుడు

నెన్నెల(బెల్లంపల్లి): నెన్నెల మండలం గొల్లపల్లిలో వారం రోజులుగా విషజ్వరాలతో గ్రామస్తులు బాధపడుతున్నారు. ఇంటికి ఇద్దరు, ముగ్గురు జ్వర పీడితులు ఉన్నారు. వీరి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. చికిత్స చేయించుకునే స్తోమత లేక పేదలు జ్వరంతో మంచంలోనే ఉంటున్నారు. వర్షాకాలం ప్రారంభంలో ఒక్క రోజు మాత్రమే గొల్లపల్లిలో క్యాంపు ఏర్పాటు చేశారని, ఇంత వరకు వైద్య సిబ్బంది గ్రామానికి రావట్లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణంతోనే జ్వరాలు ప్రబలుతున్నాయి. అధికారులు స్పందించి ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయకపోతే జ్వరాలు మరింత ప్రబలే అవకాశం ఉంది.

గూడెంలో శ్రావణ సందడి



సత్యనారాయణవ్రతాలు నోముకుంటున్న భక్తులు

దండేపల్లి(మంచిర్యాల): దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం శ్రావణ సందడి కనిపించింది. ఆలయ సమీపంలోని గోదావరి నదిలో భక్తులు స్నానాలు ఆచరించారు. మహిళలు గంగమ్మతల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపై ఉన్న రమాసహిత సత్యనారాయణస్వామిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నోముకున్నారు. దీంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

'ఇన్‌స్పైర్' గడువు పెంపు

మంచిర్యాలసిటీ: 2017–18 విద్యాసంవత్సరం ఇన్‌స్పైర్ మనక్ నమోదు గడువును వచ్చే నెల 15 తేదీ వరకు పెంచుతూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని డీఈవో డాక్టర్ కె.రవికాంత్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఇప్పటి వరకు నమోదు చేసుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

'అటల్ ల్యాబ్' గడువు పెంపు

ఉన్నత పాఠశాలల్లో ల్యాబ్ మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ ల్యాబ్ మంజూరుకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఈనెల 31 వరకు పెంచినట్టు డీఈవో కె.రవికాంత్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 400 మంది విద్యార్థులు, నెట్, విశాలమైన గదులు, విద్యుత్ సౌకర్యం ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల యాజమాన్యాల వారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

బండెడు నారుకు రూ.700



సుబ్బరాంపల్లి వద్ద ఎడ్లబండిలో వరినారు తీసుకెళ్తున్న రైతు

చెన్నూర్‌రూరల్: ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు సక్రమంగా కురవక పోవడంతో రైతులు వరి సాగుకు ముందుకు రాలేదు. బోరుబావులున్న కొందరు రైతులు మాత్రమే వరినారు అలికారు. ప్రస్తుతం కురుస్తున్న అడపా, దడపా వర్షాలకు రైతులు వరి సాగు చేసేందుకు సిద్ధం అయ్యారు. కానీ నారు లేకపోవడంతో ఎడ్లబండి నిండా నారుకు రూ.700లు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు.

సెర్ప్ ఉద్యోగుల ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ఆందోళ చేపట్టిన ఉద్యోగులు

మంచిర్యాలఅగ్రికల్చర్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పని చేస్తున్న మండల సమాఖ్య ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఉద్యోగులు మాట్లాడుతూ పన్నెండేళ్లుగా సెర్ప్ మండల స్థాయి అకౌంటెంట్, కంప్యూటర్, ఆపరేటర్లు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. అనేక సార్లు సమస్యలను పరిష్కరించాలని ప్రజప్రతినిధుల, ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. 2013లో ప్రభుత్వం సీబీవో హెచ్‌ఆర్‌ని వర్తింపజేయాలని సూచించన అవసరమైన సర్క్యులర్ నెం. 261/ హెచ్, ఆర్./ సెర్ప్ / 2013 ను విడుదల చేసి అర్హత సర్టిఫికెట్లను పరిశీలించినట్లు తెలిపారు. కానీ ఇంత వరకు అమలు మాత్రం జరగలేదని పేర్కొన్నారు. సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేసి, కనీసం వేతనం రూ. 18500 సెర్ప్ నుంచి అందించాలన్నారు. అటెండర్లరకు రూ. 10,500 చెల్లించాలని, ఆరోగ్య భద్రత, బీమా కల్పించి హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

దేశశాంతికే ఉపవాస దీక్షలు



మహాసభకు హాజరైన అభిమానులు

- ఫాస్టర్ ప్రవీణ్‌కుమార్
- ఘనంగా కల్వరి మినిస్ట్రీ మహాసభ
- లక్షమందికి పైగా హాజరు



మహా సభలో వేదికపై అభివాదం చేస్తున్న ఫాస్టర్ ప్రవీణ్, సిస్టర్ షారూన్

కాసిపేట(బెల్లంపల్లి): రాష్ట్రీయ రహదారి పక్కన ఉన్న కల్వరి మినిస్ట్రీ వారు మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఐదో మహాసభలు ఘనంగా నిర్వహించారు. 50 రోజుల ఉపవాస దీక్షల ముగింపును పురస్కరించుకుని గురువారం అర్ధరాత్రి వరకు నిర్వహించిన మినిస్ట్రీ మహాసభలకు లక్షకు పైగా అభిమానులు హాజరయ్యారు. మహాసభల్లో కల్వరి మినిస్ట్రీ ఫాస్టర్ ప్రవీణ్‌కుమార్, సిస్టర్ షారూన్ అభిమానులనుద్దేశించి ప్రసంగించారు. కులమతాలకతీతంగా దేశం శాంతియుతంగా ఉండాలని ఉపవాస దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. అన్నివర్గాల సంతోషమే తమ కోరిక అని, కొందరు సంఘానికి వ్యతిరేకంగా విమర్శలు చేస్తూ కుట్రలు పన్నుతున్నా, తాము మాత్రం వారి మేలుకోసం ప్రార్థించడం జరుగుతుందన్నారు. దేశ నలుమూలల నుంచి లక్షలాది మంది తరలి రావడం బెల్లంపల్లి పేరును దేశస్థాయిలో నిలుపుతుందన్నారు. దేశం బాగుండేలా ప్రతి ఒక్కరూ ఉపవాసదీక్షలు, ప్రార్థనలు చేయాలన్నారు. సభలకు అన్నివర్గాల ప్రజలు హాజరుకావడం ఆనందంగా ఉందని, ప్రభువు దీవెనలు ఎప్పటికీ ఉంటాయన్నారు. కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఇతర ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నాతాధికారులు హాజరయ్యారు. కాసిపేట ఎస్సై సతీష్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్సైలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఫొటోగ్రఫీ పోటీల్లో సంపత్‌కు అవార్డు





ఫొటోగ్రఫీ పోటీల్లో అవార్డు సాధించిన ఫొటో, సంపత్‌కుమార్ (ఫైల్)

నస్పూర్(మంచిర్యాల): ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీల్లో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో పీఆర్‌ఏగా పని చేస్తున్న పి.సంపత్‌కుమార్‌కు అవార్డు (కన్సోలేషన్ బహుమతి) లభించిది. ప్రభుత్వం హరితహారం అంశంపై నిర్వహించిన పోటీలో అవార్డు సాధించిన సంపత్‌కుమార్‌కు పలువురు అభినందించారు. సంపత్‌కుమార్ గతంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం, ఫొటోగ్రఫీ సంస్థలు నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, నగదు బహుమతులు సాధించారు. ఈనెల 19న హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో జరిగే ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ బహుమతి ప్రదానోత్సవ వేడుకల్లో సంపత్‌కుమార్ ఈ అవార్డును అందుకోనున్నారు.

హలో సాక్షి..
చెన్నూర్ (ఆర్‌సీ) : 87908 11433,
చెన్నూర్‌రూరల్: 96661 54367,
మందమర్రి: 81063 85108,
జైపూర్: 85209 45664,
రామకృష్ణాపూర్: 99892 36655
భీమారం: 9441166869,
కోటపల్లి: 9014415943,
మందమర్రి రూరల్: 9949703181



రోడ్డును బాగుచేయరూ..



రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

చెన్నూర్‌రూరల్: మండలంలోని రచ్చపల్లి గ్రామంలో రోడ్లన్నీ బురదమయంగా తయారయ్యాయి. రోడ్లపై కాలు తీసి వెయ్యలేని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం కావడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జ్వరాల బారిన పడే సూచనలున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

నరకప్రాయంగా రోడ్లు

- రోడ్లతో ఇబ్బందులు
- ఎన్నిమార్లు కోరినా పట్టించుకోని పాలకులు, అధికారులు
- ప్రజలకు తిప్పలు
- విడుదల కాని నిధులు
- ముందుకు కదలని పనులు



బురదమయంగా తయారైన వెంకటాపూర్‌లోని రోడ్డు

మందమర్రిరూరల్: మండలంలోని వెంకటాపూర్(గుడిపెల్లి)గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్లన్నీ బురదమయమై ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. గ్రామంలోని రోడ్లతో పాటు విధులకు వెళ్లాల్సిన రోడ్డు గుంతలు పడి బురదమయంగా తయారు కావడంతో ప్రమాదాలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయి. కనీసం ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా, ప్రసవం కోసం ఆసుపత్రికి తీసుకువెళ్దామన్నా, అల్లర్లు జరిగి రక్షక భటులు రావాలన్నా ఈ రోడ్లు ఎంత మాత్రం సహకరించవు. ఈ రహదారి గుండా మందమర్రి మండలంలోని పలు గ్రామ పంచాయతీల ప్రజలతో పాటు జైపూర్, నెన్నెల మండలంలోని ప్రజలు కూడా రాకపోకలు కొనసాగిస్తారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గం దగ్గరగా ఉంటుంది. మందమర్రి మండలానికి చివరన ఉన్న ఈ గ్రామ పంచాయతీకి సర్పంచ్ సీలం సూరమ్మ సీసీసీలో భర్త ఉద్యోగ రీత్యా ఉంటున్నారు. ప్రజా కార్యక్రమాలు ఏమైనా ఉంటే హాజరై అతిథిగా వచ్చి వెళ్తూ ఉంటారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంతవరకు ఏ ప్రజాప్రతినిధి ఈ గ్రామ పంచాయతీకి వచ్చిన దాఖలాలు లేవు.

సర్పంచిని నిర్బంధించినా..

గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్ల సౌకర్యం కల్పించాలని గత మాసంలో మూడో తేదీన జరిగిన గ్రామ సభలో గ్రామస్తులంతా ఏకమై సర్పంచి సూరమ్మ, వార్డు సభ్యులతో పాటు గ్రామ కార్యదర్శిని పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. గ్రామస్తులు రోడ్ల అభివృద్ధి విషయంపై ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యులు నల్లాల ఓదెలు దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో గ్రామంలోని రోడ్లన్నీ ప్రజలు నడవలేని దుస్థికి చేరుకున్నాయి. ప్రజాప్రతినిధులను నిర్బంధించి రెండు నెలలు కావస్తున్నా అభివృద్ధి విషయంలో ఒక్క అడుగు కూడా వేయక పోవడంతో గ్రామస్తులు ఆగ్రహంతో ఉన్నారు. రోడ్లు నిర్మించేందుకు పాలకులు, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. రోడ్లకోసం ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు.

రోడ్ల కోసం దీక్ష చేపడతా..



గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్లు లేక ప్రజలందరికి ఇబ్బంది అవుతున్న మాట వాస్తవమే. రోడ్లు ఏర్పాటు కోసం అధికారులతో పాటు మంత్రులు, ముఖ్యమంత్రి చాంబర్ వరకు వెళ్లాం. రోడ్లకు సంబంధించి గ్రామసభల్లో తీర్మానం చేసి అధికారులతో ఎస్టిమేషన్ వేయించడం జరిగింది. రూ.2 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. అధికారులతో పాటు సింగరేణి అధికారులను కూడా కలిశాం. ఇంత వరకు ఏ అధికారి స్పందించింది లేదు.

– సీలం సూరమ్మ, సర్పంచ్, వెంకటాపూర్

పంచదార సరఫరా చేయండి

భీమారం: రేషన్ షాపుల ద్వారా అందించే పంచదారను కొన్ని నెలలుగా నిలిపి వేశారని తిరిగి అందించాలని భీమారం మండలంలోని ప్రజలు కోరుతున్నారు. గతంలో కందిపప్పు కూడా అందించారని పేర్కొన్నారు. దాన్ని కూడా రద్దు చేశారని వాపోయారు. ప్రభుత్వం సబ్సిడీ సరకులను ఒక్కొక్కటిగా రద్దు చేయడం అన్యాయమని అన్నారు. సామాన్యులను దృష్టిలో పెట్టుకొని కనీసం పంచదారను తిరిగి పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామకృష్ణాపూర్ : మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట హెవెన్ ఆఫ్ హోప్ పాఠశాలలో విద్యనభ్యసించిన 2012–13 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆరేళ్ల అనంతరం పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు కలుసుకుని ఆప్యాయత, అనురాగాలను పంచుకున్నారు. ఉదయం నుంచి ఒకరికొకరు క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపారు.ఈ సందర్భంగా అప్పటి పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేరోలిన్ విగ్, డైరెక్టర్ పాల్‌విగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

రామకృష్ణాపూర్: టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛ భారత్ చేపట్టారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు చెత్తచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ పట్టణ అధ్యక్షుడు జిలకర మహేశ్, లక్ష్మీకాంత్, శేఖర్, సాయికుమార్, నరేందర్, అరుణ్, తేజ, సంతోశ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు

చెన్నూర్: పట్టణంలోని జగన్నాథాలయం సమీపంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 367వ జయంతి వేడుకలను స్థానిక గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడారు. గౌడ జాతి ఉన్నతి కోసం పాపన్న గౌడ్ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. నిజాం నిరంకుశ పాలనుకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి పాపన్న గౌడ్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో కుర్మ రాజగౌడ్, పొన్నం ఎల్లగౌడ్, రఘువీరాగౌడ్, పొన్నం మల్లేశంగౌడ్, కోరకొప్పుల శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పొన్నం లస్మగౌడ్, చిన్నిగౌడ్, రాజగౌడ్, రమేశ్‌గౌడ్, మల్లాగౌడ్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

కోటపల్లి: గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి మించి నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చంద్రమోహన్ ఆన్నారు.కోటపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలను శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాబోధన, విద్యార్థుల సామర్థ్యాల గురించి ప్రధానోపాధ్యాయుడు సూర్యదాసును అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, స్థానికంగా ఉండాలన్నారు. పాఠశాలలో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని పేర్కొన్నారు. వృత్తిలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. దీని కోసం ఉపేక్షించేది లేదని చెప్పారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలని తెలిపారు. మంచిభోజనం, దుస్తులు అందజేసి వారిలో మానసిక పరివర్తన తీసుకు రావాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. గిరిజన విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సూర్యదాసు, వార్డెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

చెన్నూర్: మండలంలో జాతీయ అక్షరాస్యత అర్హత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సాక్షర భారత్ జిల్లా ఇన్‌చార్జి పురుషోత్తం నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 20న జాతీయ స్థాయిలో నిర్వహించే జాతీయ అక్షరాస్యత అర్హత పరీక్షలపై ఎంపీడీవో వేముల మల్లేశం అధ్యక్షతన గ్రామ సమన్వయ కర్తలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఎంఈవో రాధాకృష్ణమూర్తి, ఏపీఎం ప్రమీల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పవిత్ర, డీఆర్‌పీలు సుందిళ్ల రమేశ్, కొండు జనార్దన్, మహేందర్ పాల్గొన్నారు.

20న నేతకాని పొలాల పండుగ

మందమర్రి: ఈ నెల 20న నేతకాని పొలాల పండుగ జాతరను నేతకాని కులస్తులు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేతకాని పొలాల పండుగ జాతరను ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర పండుగగా ప్రకటించాలని కోరారు. పొలాల పండగ జాతరకు నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం అశోక్ ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు. నేతకాని కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.



వెండితెర



నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00



గొర్రెకు ఇంజక్షన్ వేస్తున్న యాదవుడు

యాదవుడే వైద్యుడు..!

భీమారం: వర్షాకాలంలో గొర్రెలకు వివిధ రకాల వ్యాధులు సోకి అస్వస్థకు గురికాగా వైద్యం అందించాలని భీమారంలోని పశువైద్యశాల వైద్యులకు తెలుపగా మందులు లేవని ఉచిత సలహా ఇచ్చారు. దీంతో యాదవులు వేలాది రూపాయల గొర్రెలను చంపుకోలేక ప్రైవేట్‌గా మందులు కొనుగోలు చేసి ఇంజక్షన్ల రూపంలో వారే గొర్రెలకు ఇచ్చి వాటిని బతికించుకుంటున్నారు.

విద్యాసామగ్రి వితరణ

రామకృష్ణాపూర్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంచిర్యాలకు చెందిన ఓంస్టీల్ ప్రొప్రైటర్ మహేశ్ రేణుక తన వంతు చేయూతగా శుక్రవారం విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. నోట్‌బుక్స్, పెన్నులు, ప్యాడ్స్, గొడుగులు తదితర సామగ్రిని అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని ఎదగాలన్నారు. హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు నరేందర్ రావు, దామోదర్‌రెడ్డి, రాపర్తి లక్ష్మీనారాయణ, రాజయ్య పాల్గొన్నారు.

ఘనంగా గట్టు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మందమర్రిరూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని రెండో జోన్‌లోని పార్టీ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి అజీముద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరుపుకున్నారుద్ధ్వ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గట్టు శ్రీకాంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి వంశీ, పట్టణ అధ్యక్షుడు జావీద్, సోను, రఫిక్, అజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఓపెన్‌కాస్టును రద్దు చేయాలి



మద్దతు తెలుపుతున్న నాయకులు

మందమర్రి: మందమర్రి ఏరియాలోని కల్యాణిఖని ఓపెన్‌కాస్టును రద్దు చేయాలని కోరుతూ ఎర్రగుంటపల్లె గ్రామంలో గ్రామస్తులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 829 రోజులకు చేరుకున్నాయి. గ్రామస్తులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెంచు రమేశ్ సందర్శించి వారికి మద్దతుగా దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2014 ఎన్నికల ప్రచార సమయంలో ఇప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిలో ఓపెన్‌కాస్టు గనులతో ఉత్తర తెలంగాణ విధ్వంసానికి గురవుతుందని ఓపెన్‌కాస్టులు లేని తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. ఓపెన్‌కాస్టును వ్యతిరేకిస్తూ ఎర్రగుంటపల్లె గ్రామస్తులు చేపట్టిన ఉద్యమానికి ప్రజాఫ్రంట్ మద్దతు ఎప్పటికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. దీక్షలో ప్రజాఫ్రంట్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

తట్టు, రుబెల్లా టీకాలు వేయించాలి



చెన్నూర్: టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

చెన్నూర్: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మీజిల్స్ రుబెల్లా వాక్సినేషన్ ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. ఎమ్మార్ వాక్సినేషన్‌లో భాగంగా స్థానిక ఉర్దూ మీడియం పాఠశాలలో మలేరియా యూనిట్ ఆఫీసర్ పుట్ట సత్తయ్య, ఏఎన్‌ఎం స్వరూప ఆధ్వర్యంలో చిన్నారులకు ఎమ్మార్ వాక్సిన్ వేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమారం: పిల్లలకు రుబెల్లా టీకాలు కచ్చితంగా వేయించాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అమ్రీన్ కోరారు.శుక్రవారం భీమారం మండలకేంద్రంలోని గిరిజనాశ్రమ పాఠశాలలో టీకాలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయ, ఏఎన్‌ఎం లు కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: చిన్నారుల్లో వ్యాధుల నివారణకు ఎమ్మార్ వ్యాక్సిన్ దోహదపడుతుందని హెచ్‌ఎం జయలక్ష్మి అన్నారు.మండలంలోని సర్వాయిపేట ప్రాథమిక పాఠశాలలో, దేవులవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మీజిల్స్,రుబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. హెచ్‌ఎం బాపు, ఉపాధ్యాయులు విక్రమ్‌రావు,రమేశ్, సంపత్, పంచాయతీ కార్యదర్శి రవళి, ఏఎన్‌ఎంలు విజయ, లక్ష్మీ, జ్యోతి, ఆంగన్‌వాడీ కార్యకర్త సరోజ పాల్గొన్నారు.

స్వచ్ఛ పక్వాడతో పరిసరాలు పరిశుభ్రం



మొక్కకు నీళ్లు పోస్తున్న జీఎం రాఘవులు

మందమర్రి: సింగరేణి సంస్థ చేపట్టిన స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం ద్వారా ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్లు, కార్మిక కాలనీల పరిసరాలు పరిశుభ్రంగా తయారు అవుతున్నాయని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.రాఘవులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏరియా సెక్యూరిటీ విభాగం కార్యాలయంలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జీఎం రాఘవులు సెక్యూరిటీ అధికారులు, సిబ్బందితో కలిసి కార్యాలయంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం వేంకటేశ్వర్లు, సీనియర్ సెక్యూరిటి ఆధికారి వెంకటేశ్వర్లు, జూనియర్ అధికారి రాబిన్‌సన్, ఫిట్ కార్యదర్శి రాజయ్య, డ్యూటీ జమేదార్ పంగ రాజయ్య, సిబ్బంది సంజీవ్, రవి, రాజేశం, శ్రీనివాస్, రమేశ్‌లతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నిరాహార దీక్షకు తరలిన నాయకులు



చెన్నూర్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చకినారపు అనిల్ కుమార్ ఆధ్వర్యంలోరూ. రూ.100 కోట్లతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన నిరాహార దీక్షలకు చెన్నూర్‌కు చెందిన ఏడుగురు ఆర్యవైశ్య సంఘం నాయకులు తరలివెళ్లారు. వారిలో చకినారపు కిరణ్‌కుమార్, గర్రెపల్లి నర్సయ్య, మంచాల బాపు, పురుషోత్తం, చకినారపు నవీన్, గన్ను రవికుమార్, శంకర్ ఉన్నారు.

Zone Guide

20న ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు

రామకృష్ణాపూర్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన మంచిర్యాలలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో అండర్–14, అండర్–17 ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.రాజయ్య తెలిపారు. వయస్సు ధ్రువీకరణ పత్రాలతో 20న ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోటపల్లి: కోటపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ రమేశ్ తెలిపారు. ఎంపీసీ 24 సీట్లు, బైపీసీ 14సీట్లు, సీఈసీ 14 సీట్లు, ఎంఈసీలో 40 సీట్లు ఖాళీలు ఉన్నాయని, కళాశాలలో చేరేందుకు విద్యార్థులు ఈనెల 23లోగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 8106693330 ఫోన్ చేయాలని కోరారు.

సీఎస్పీలో స్వచ్ఛ పక్వాడ

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సీఎస్పీలో శుక్రవారం స్వచ్ఛపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎస్పీ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు చెత్తచెదారాన్ని ఏరివేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు రాకుండా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సురేశ్, ఫిట్ కార్యదర్శి జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సత్యనారాయణ, వైద్యుడు
అంశం: వైద్యసౌకర్యాలు

ప్రశ్న: రోగులకు సేవలందించేందుకు సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

జవాబు: గతంతో పోలిస్తే ప్రస్తుతం ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయి.

ప్రశ్న: మందుల సరఫరా ఎలా ఉంది?

జవాబు: సీజనల్ వ్యాధులను నయం చేసేందుకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న: డెలివరీలు చేసేందుకు ఆపరేషన్ గది బాగుందా?

జవాబు: ప్రభుత్వం డెలివరీలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరుగాలని అదేశాలు జారీ చేసింది. ఆపరేషన్ గదిలో అధునాతనమైన సౌకర్యాలు కల్పించింది.

ప్రశ్న: వైద్యుల కొరత ఉందా?

జవాబు: సిబ్బంది, వైద్యులు కొరత లేకుండా అన్ని పోస్టులను మంజూరు చేసింది. వైద్యుల పోస్టులు భర్తీ అయ్యాయి. నాల్గో తరగతి సిబ్బంది కాంట్రాక్ట్ పద్ధతి మీద తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రశ్న: రోగుల తీవ్రత పెరగడంతో అందరికి వైద్య సేవలు అందిస్తున్నారా?

జవాబు: వర్షాకాల సీజన్ కావడంతో రోజుకు 300లకు పైగా రోగులు అసుపత్రికి వస్తున్నారు. వైద్యులు ఉండడంతో రోగులకు సేవలందించడంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. జ్వరమొస్తే తక్షణమే వైద్యశాలకు రావాలి.

– చెన్నూర్



కాలువ పనులెప్పుడో..?

మూడేళ్లుగా నిలిచిన ప్రాణహిత ప్రధాన కాలువ పనులు

- జిల్లెడ వద్ద వంతెన కోసం నిరీక్షణ
- అసంపూర్తి రోడ్డుతో ప్రజలకు ఇబ్బందులు



జిల్లెడ వద్ద కోతకు గురవుతున్న ప్రాణహిత చేవెళ్ల కాలువ రోడ్డు



కాలువ వద్ద నడవడానికి కూడా వీలులేకుండా ఉన్న రోడ్డు

వేమనపల్లి: తెలంగాణ వరప్రదాయిని ప్రాణహిత చేవెళ్ల ప్రధాన కాలువ నిర్మాణ పనులు అసంపూర్తిగా మారడం తో మండల ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. గతేడాది పీఎంజీఎస్‌వై నిధులు రూ.18 కోట్లతో ముత్తాపురం గ్రామం నుంచి మండల కేంద్రం వరకూ తారు రోడ్డు పనులు పూర్తయ్యాయి. కానీ జిల్లెడ సమీపంలో ఉన్న ప్రాణహిత చేవెళ్ల కాలువ వద్ద పనులు పూర్తి కాలేదు. ఇక్కడ అలైన్‌మెంట్ ప్రకారం హైలెవల్ వంతెన నిర్మించాలి. సుమారు 14 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా వంతెన నిర్మాణంపై దృష్టి సారించడం లేదు. దీంతో మండలవాసులకు రవాణా కష్టాలు మొదలయ్యాయి.

పట్టించుకోని అధికారులు..

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొటాల మండల తమ్మి డిహెట్టి వద్ద నుంచి ప్రధాన కాలువ తవ్వకాలు పూర్తి చేశారు. జిల్లెడ గ్రామ సమీపంలో కాలువకు రోడ్డు అడ్డంగా వచ్చింది. అక్కడ కాలువ నిర్మిత నిధులతోనే వంతెన నిర్మించాల్సి ఉంది. కానీ ఇంజినీరింగ్ అధికారులు వంతెన నిర్మించకుండా వదిలివేశారు. ఆ తర్వాత టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రాజెక్ట్‌ల రీ డిజైనింగ్ పేరిట ప్రాణహిత చేవెళ్ల ప్రధాన కాలువ పనులకు బ్రేక్ వేశారు. దీంతో మూడేళ్లుగా ప్రాణహితచేవెళ్ల ప్రధాన కాలువ పనులు నిలిచిపోయాయి.

మొదలైన కష్టాలు..

వంతెన నిర్మాణ స్థలం వద్ద సుమారు 200 మీటర్ల పొడవున రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయలేదు. ఇరువైపులా తారు రోడ్డు పూర్తయినా ఫలితం లేకుండా పోయింది. ఈ రోడ్డే మండల కేంద్రం వయా నియోజక వర్గ కేంద్రానికి ప్రధాన రహదారి. ఇక్కడ వంతెన, రోడ్డు పూర్తయితే మండలంతో పాటు దహెగాం, కన్నెపల్లి మండలాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. మండల కేంద్రం వరకు ఎల్లవేలలా బస్ సౌకర్యం ఉంటుంది. మూడేళ్లుగా వంతెన నిర్మాణంపై దృష్టి సారించకపోవడంతో కాలువ వద్ద మట్టి కోతకు గురవుతుంది. రోడ్డు బురదమయంగా మారుతుంది.

నాయకులు స్పందించాలి



ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు చొరవ చూపి ప్రత్యేక నిధులతో జిల్లెడ వద్ద వంతెన, రోడ్డు పూర్తయ్యేలా చూడాలి. వంతెన లేకపోవడంతో రవాణా దుర్భరమై పోయింది. రోడ్డు పూర్తయినా ఫలితం లేకుండా పోతుంది. వర్షాలకు కాలువ వద్ద 200 మీటర్ల పొడవునా రోడ్డు బురదమయంగా మారింది. వాహనాలు వెళ్లేని దుస్థితి నెలకొంది.

– నార్ల సతీష్, లక్ష్మీపురం

బురదమయంగా రోడ్డు



బురదమయంగా వీగాం గ్రామానికి వెళ్లే రోడ్డు

బెల్లంపల్లి: భీమిని మండలం వీగాం గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు బురదమయంగా మారింది. ప్రతియేటా వర్షాకాలంలో రోడ్డు బురద గామారడంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డును మెరుగుపర్చకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేయించి బురద లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

న్యూస్ బాక్స్

పోలీస్ స్టేషన్‌లో 'స్వచ్ఛభారత్'

నెన్నెల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్సై చందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఏఎస్సై రామన్న పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

తాండూర్: మండలంలోని రేపల్లేవాడ సమీపంలో ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్‌సీ ఎస్‌వోటీ అరవిందరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్‌లు రాంచందర్, జమీల్ రేపల్లేవాడ సమీపంలో తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో తాండూర్ వైపు వెళ్తున్న ఆటోను తనిఖీ చేయగా 4.50 క్వింటాళ్ల రేషన్ పట్టుబడ్డాయి.

ఎన్‌ఐవోఎస్ పరీక్ష విజయవంతం చేయాలి

కాసిపేట: సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఈనెల 20న వయోజనులకు నిర్వహిస్తున్న ఎన్ఐవోఎస్ పరీక్షను విజయవంతం చేయాలని ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, మండల కోఆర్డినేటర్ రాజుకుమార్ కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో వీసీవోలకు సమావేశం నిర్వహించి ప్రశ్నపత్రాలు అందించారు. మండల వ్యాప్తంగా 2570మంది వయోజనులు పరీక్ష రానున్నట్లు తెలిపారు.

రేపు బోనాల జాతర

బెల్లంపల్లి: పట్టణంలో గంగమ్మతల్లి బోనాల జాతరను ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోచమ్మ చెరువు వరకు ర్యాలీ నిర్వహించి గంగమ్మ తల్లికి పాలాభిషేకం చేయనున్నట్లు వెల్లడించారు. గంగపుత్రులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

లయన్స్ సేవలు విస్తరించాలి

- ఎమ్మెల్యే చిన్నయ్య



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి: గ్రామీణ ప్రాంతాలకు లయన్స్‌క్లబ్ సేవలు మరింత విస్తరించాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచించారు. శుక్రవారం లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి పర్యటనను పురస్కరించుకుని మున్సిపాలిటీలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నిస్వార్థంగా సేవ చేయడం వల్ల ప్రజలకు ఎంతో చేరువ కావచ్చన్నారు. పోచమ్మ గుడి వద్ద పుర ప్రజలు, భక్తుల కోసం చేతి పంపు, తాగునీటి సదుపాయం కల్పించడానికి లయన్స్‌క్లబ్ నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అంతకు ముందు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ కోదండ రామాలయంలో సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు వద్ద నిర్మించిన వెయిటింగ్ హాల్‌ను లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బెల్లంపల్లి అధ్యక్షకార్యదర్శులు రాజలింగం, పైడాకుల రాజన్న, కోశాధికారి ప్రభాకర్, సభ్యులు నారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, రమేశ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు టి.గోపికిషన్‌సింగ్, న్యాయవాదులు రవికుమార్, రాము, రాజేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపు ఏర్పాటుకు భూమిపూజ



చేతి పంపుకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

తాండూర్: మండల కేంద్రంలో శనివారం సంత ప్రాంతం వద్ద చేతి పంపు ఏర్పాటుకు ఎంపీపీ మాసాడి శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు మంగపతి సురేష్‌బాబు శుక్రవారం భూమిపూజ చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో బోరు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, ఎంపీటీసీలు ఎస్.శంకర్, దుగుట స్వప్న, ఉపసర్పంచ్ సుభాష్, ఈవోపీఆర్డీ సువార్త, ఈవో వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కరెంట్ తీగలు సరిచేయాలి



భీమిని: మండలంలోని ఐతపల్లిలో కరెంట్ తీగలు సరిచేయాలి. తీగలు వేలాడుతున్నాయి. శుక్రవారం భాగ్య అనే మహిళ డిష్‌వైర్‌తో మృతి చెందింది. తీగల సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి డిష్‌వైర్, కరెంట్ తీగలు సరిచేయాలి.

– బోగె అర్జున్, ఐతపల్లి

బస్సు సౌకర్యం కల్పించాలి



నూతనంగా ఏర్పడిన కన్నెపల్లి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి. బస్సు రాకపోవడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దహెగాం, కొంచెల్లి వెళ్లే బస్సులు మండల కేంద్రానికి వస్తే మా సమస్యలు తీరుతాయి.

– గోసుకుల బాపు, కన్నెపల్లి



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00

21న ఢిల్లీలో వామపక్షాల ధర్నా

- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఎస్.కృష్ణ



మాట్లాడుతున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

బెల్లంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు నిరసనగా ఈ నెల 21న ఢిల్లీలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఎస్.కృష్ణ తెలిపారు. పట్టణంలోని ఆపార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతును నొక్కేస్తుందన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే ధర్నాకు ప్రజలు, ప్రజా స్వామికవాదులు, వామపక్షాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంసీపీఐ(యూ) నాయకులు వెంకటేష్, రాజేంద్రప్రసా ద్, రమేశ్, లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

తాండూర్: ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక శ్రీ వాణినికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డి.రామ్మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు సెప్టెంబర్ 4 వరకు, అపరాధ రుసుముతో సెప్టెంబర్ 14 వరకు ఫీజు చెల్లించవచ్చని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9440870574, 9866170234 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి ఏబీవీపీ శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న నాయకులు

బెల్లంపల్లి: ఈనెల 19, 20 తేదీల్లో కార్యకర్తలకు సైద్ధాంతిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ విభాగ్ సంఘటన కార్యదర్శి రంజిత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ నాలుగు జిల్లాల స్థాయి కార్యకర్తల సైద్ధాంతిక శిక్షణ తరగతులను పట్టణంలోని మహేశ్వరి భవన్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ తరగతులకు సుమారు 150 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపా రు. తెలంగాణ ప్రాంత సహ సంఘటన కార్యదర్శి బాబురావ్ పాల్గొంటారని పేర్కొన్నారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కృష్ణ దేవరాయలు, మురళీశ్రావణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎంఆర్ వ్యాక్సినేషన్



వేమనపల్లి: టీకాలు వేస్తున్న సిబ్బంది

బెల్లంపల్లి: మున్సిపాలిటీలో ఎంఆర్ వ్యాక్సినేషన్ శుక్రవారం రెండో రోజు ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో వ్యాక్సినేషన్ చేపట్టారు. బెల్లంపల్లి వ్యాప్తంగా రెండో రోజు 715 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డి.శ్యాంబాబు, శివప్రతాప్, మంనుంజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లో..

వేమనపల్లి: మండలంలోని మారుమూల గ్రామాలు కళ్లంపల్లి, ముక్కిడిగూడెం, జాజులపేట గ్రామాల్లో వైద్యాధికారి రష్‌పాల్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సైతం టీకాలు వేశారు. రెండోరోజు మొత్తం 316 మందికి టీకాలు వేసినట్లు వైద్యాధికారి వెల్లడించారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ సరోజ, హెల్త్ అసిస్టెంట్‌లు ఆర్ బాపు, లింగన్న, ఏఎన్‌ఎంలు మంజుల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల: మండలంలోని కుశ్నపల్లి ఆశ్రమ పాఠశాల, మైలారం పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ టీకాలు వేయించారు. సర్పంచ్‌లు స్వప్న, సుమలత ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం లచ్చన్న, మైలారం హెచ్‌ఎం లింగన్న, డాక్టర్ ధనుంజయ్, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటరమణ, మెర్సీ, హెల్త్ అసిస్టెంట్ చీర్ల ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

‘బెల్లంపల్లి అభివృద్ధిని పట్టించుకోని పాలకులు’

బెల్లంపల్లి: బెల్లంపల్లి అభివృద్ధిని పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ జి.రమేశ్ విమర్శించారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆర్టీసీ బస్ డిపో మంజూరు కాలేదన్నారు. మెడికల్ కళాశాల మంజూరై అర్ధాంతరంగా రద్దయిందన్నారు. పట్టణానికి పీజీ కళాశాల మంజూరు చేయాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు ప్రకాష్, గోవర్ధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



బెల్లంపల్లి: పాపన్నగౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎస్సై గంగరాజగౌడ్

బెల్లంపల్లి: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్సై గంగరాజగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పాపన్నగౌడ్ చూపిన మార్గం అనుసరణీయమని తెలిపారు. పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గౌడ కులస్తులు సంఘటితం కావాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గొడిసెల ప్రసాద్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, నర్సాగౌడ్, వెంకటేశ్వరగౌడ్, శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెలలో..

నెన్నెల: మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. గౌడకులస్తులు పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా యువజన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు సాంబమూర్తిగౌడ్ మాట్లాడుతూ గోల్కొండ కోటపై దండెత్తి నిజాం ప్రభువు గుండెల్లో దడ పుట్టించిన ఘనత పాపన్నగౌడ్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మల్లాగౌడ్, గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఉపసర్పంచ్ స్వామిగౌడ్, ఉపాధ్యక్షుడు రంగు రామాగౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళిగౌడ్, నాయకులు పెంటాగౌడ్, నాగేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్: మండల కేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దాసరి మనోహర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు భూసారపు మొండిగౌడ్ మాట్లాడుతూ పాపన్న చరిత్రను గుర్తించి బ్రిటీష్ వారు లండన్ మ్యూజియంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. సమైక్య పాలకులు మాత్రం పాపన్నగౌడ్ చరిత్రను కనుమరుగు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాపన్నగౌడ్ జీవిత చరిత్రను భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా ప్రచార కార్యదర్శి పెరుమాండ్ల భాస్కర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూరగడ్డ పున్నంగౌడ్, నాయకులు చంద్రగౌడ్, కిషోర్‌గౌడ్, వెంకాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ఎస్‌సీఈయూ రాష్ట్ర మహాసభలు

తాండూర్: ఈనెల 21 నుంచి సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(ఎస్‌సీఈయూ) 14వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు ఎ.రమణ, సీఐటీయూ జిల్లా నాయకుడు దాగం రాజారాం కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పోస్టర్లు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ గోదావరిఖనిలో నిర్వహిస్తున్న మహాసభల్లో 10వ వేతన ఒప్పందం, సింగరేణి కార్మిక హక్కుల సాధన, వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణ, లాభాల వాటా చెల్లింపు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని వెల్లడించారు. మహాసభలకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు, ఎస్‌సీఈయూ గౌరవ అధ్యక్షుడు పి. రాజారావు హాజరవుతున్నట్లు తెలిపారు. నాయకులు బ్రహ్మయ్య, తుకారాం పాల్గొన్నారు.

పోరాట ఫలితమే వేతనాలు

కాసిపేట: సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పోరాట ఫలితమే వేతనాల పెంపు అని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ)రాష్ట్ర సహాయ కార్యదర్శి సంకె రవి, మందమర్రి వైస్‌ప్రెసిడెంట్ బాలాజి, నాయకులు సుధాకర్, అంజయ్య, రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల14న కార్మిక శాఖ అధికారుల సమావేశాన్ని పూర్తిగా అడ్డుకోవడంతో స్పందించి కోల్‌ఇండియా మాదిరి వేతనాలు అమలు చేశారని తెలిపారు.

ఇంటర్వ్యూ

డీజే సౌండ్‌కు అనుమతి లేదు

అంశం : పండుగలు, శాంతిభద్రతల పరిరక్షణ

కటుకూరి శేఖర్‌రెడ్డి, ఎస్సై, భీమిని



భీమిని: పండుగలకు, పెళ్లిళ్లకు మండలంలో డీజే సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదని ఎస్సై శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రానున్న వినాయక చవితి నేపథ్యంలో శాంతిభద్రతలకు తీసుకుంటున్న చర్యలపై ‘సాక్షి’ ఆయనను పలకరించింది.

సాక్షి: వినాయక చవితికి భద్రతా ఏర్పాట్లు.?

ఎస్సై: వినాయక నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా భద్రత ఏర్పాట్లు చేపడుతున్నాము. ఇందులో భాగంగా ప్రతి రోజు సిబ్బందితో రాత్రిల్లో గస్తీ ఏర్పాటు చేస్తాం.

సాక్షి: డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతులు.?

ఎస్సై: ఎక్కడ కూడా డీజే సౌండ్‌సిస్టమ్‌లకు అనుమతులు ఇవ్వడం లేదు. మైకు సిస్టమ్‌లకు అనుమతి తీసుకొని సమయానుసారం పాటించాలి.

సాక్షి: మండపాల్లో విద్యుత్ ఏర్పాట్లపై చర్యలు.?

ఎస్సై: వినాయక మండపాల్లో విద్యుత్ ఏర్పాటుకు గాను సంబంధిత శాఖ అధికారులకు అనుమతులు తీసుకోవాలి. అలాగే అర్ధరాత్రుల్లో మైకులు వినియోగించరాదు.

సాక్షి: నిర్వాహకులకు సలహాలు.?

ఎస్సై: వినాయక నవరాత్రి ఉత్సవాల సమయంలో మండపాల వద్ద పేకాట, ఇతర కార్యకలాపాలు చేయరాదు. అలాగే ప్రతి రోజు మండపాల వద్ద నిర్వాహకులు కాపలా ఉండాలి. ఎవరు కాపలా ఉంటారనే విషయాన్ని ముందుగా తెలియజేయాలి.

జీవన 'చిత్రం'

- తరగని సంపద ఛాయాచిత్రం
- నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే

ఒక్క ఫొటో వెలకొలది భావాల్ని పలికిస్తుంది. చరిత్రను సజీవంగా ఉంచుతుంది. తీపి జ్ఞాపకమై జీవితాంతం అనుభూతిగా మిగులుతుంది. ముందు తరాలకు సత్యాన్ని బోధిస్తుంది. ఉన్నది ఉన్నట్లుగా చూపేది ఫొటో ఒక్కటే.. నేడు ఫొటోగ్రఫీ డే సందర్భంగా 'సాక్షి' దృశ్య మాలిక..

ఫొటోలు:
- మధునయ్య, చెన్నూర్
- సతీశ్, జన్నారం
- ఆనంద్, కెరమెరి
- నర్సయ్య, సాక్షి ఫొటోగ్రాఫర్, మంచిర్యాల
- అరుణ్‌రెడ్డి, సాక్షి ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్
- కైలాశ్, సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



జైపూర్ మండలం వేలాల జాతరకు ఎడ్ల బండిలో వెళ్తున్న గ్రామీణులు



కెరమెరి పచ్చని గుట్టల మధ్య ప్రమాదమని తెలిసినా తప్పదు ఇలాంటి ప్రయాణం



జన్నారంలోని చేలో తెల్లబంగారం



మంచిర్యాల జిల్లాలో ఓ చెట్టు వెనక నుంచి ఆకాశాన్ని అందుకునేలా మరో చెట్టు



కెరమెరిలో భవన నిర్మాణ పనుల్లో నిచ్చెన ఎక్కుతున్న మహిళా కూలీలు



చెన్నూర్‌లో గంగాదేవికి హారతి ఇస్తున్న అర్చకులు




చెన్నూర్ పుష్కరాల్లో సెల్ఫీ తీసుకుంటన్న అక్కా, తమ్ముడు



కూలీ పనిలో తల్లి, పక్కనే తన చెల్లిని ఆడిస్తున్న అక్క



బైక్‌పై వెళ్తున్న ఓ సంచార కుటుంబం..


కెరమెరిలో అరటి గెలకు జీవామృతం


పంట పొలాల మధ్య కూత పెడుతూ రైలు



జన్నారంలో జింకలపార్కులో వన్యప్రాణులు



మంచిర్యాల మండలంలో వాటర్‌క్యాన్లతో పిల్లల్ని నీటి మడుగులో విసురుతున్న దృశ్యం



కెరమెరి మండలంలో కాలమేదైనా నిషానికి తప్పని పడవ ప్రయాణం




తలమడుగు మండలంలో కొండల నడుమ చెరువు




మంచిర్యాల రాముని చెరువులో తన ప్రతిబింబంతో సూర్యుడు

తీపి జ్ఞాపకమై బంధాల్ని
బలపరిచి..
తేట మనసుల్లో
తేనెలొలకబోసి..
బోసినవ్వులకు
చిత్ర రూపమిచ్చి..
చరిత్రపుటలను
సజీవంగా ఉంచి..
మాటలకందని
భావాలను వెల్లడించి..
మూగబోయిన
గొంతుకలను పలికించి..
వాడిపోయిన
మనసులను పరికించి..
వాస్తవాలను
అనునిత్యం పరిశీలించి..
నిజరూపానికి నిలువుటద్దమై..
ఆదర్శానికి ఆత్మవిశ్వాసమై..
వేల భావాల్ని పలికించేది
ఫొటో ఒక్కటే..


కెరమెరి ఘాట్ వద్ద బిడ్డను ఎత్తుకుని చెట్టుపై కూర్చున్న కోతి


తలమడుగు మండలం సక్కు(జ) చెరువు గట్టుపై కొంగ సేద తీరుతూ..



జన్నారంలో నింగిలో, నీటిలో ప్రతిబింబిస్తున్న మోడువారిన చెట్టు





నిర్మల్-ఆదిలాబాద్ 44వ నెంబర్ జాతీయ రహదారి వంకర టింకరగా..



వ్యవసాయ పనుల్లో సాయం చేస్తున్న చిన్నారులు



మంచిర్యాల జిల్లాలో పనులకు వెళ్తున్న కూలీలు



మంచిర్యాల జిల్లాలో బైక్‌తో పత్తి పంటకు గుంటు కొడుతున్న యువకులు



ఉపాధిహామీ పనులకు వెళ్తున్న కూలీలు



నాగోబా ఆలయానికి గంగనీళ్లతో వెళ్తున్న మెస్త్రం వంశీయులు